# నివాస్ న్యూస్

## తెలుగు దిన పత్రిక

సంపుటి : 01 సంచిక : 372 ఎడిటర్ : బజ్జుర్ల శ్రీనివాస్, ప్రకాష్ జాదవ్, ఆదివారం.18.05.2025 పేజీలు :6 వెల : రూ.4



## రిపోర్టర్లు కావలెను

నివాస్ న్యూస్ దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ క్రైమ్ రిపోర్టర్లు నియోజక వర్గాల వారీగా ఆర్ సి ఇన్‌చార్జిలు మరియు రిపోర్టర్లు కావలెను

ఫోన్ నెంబర్ : 8099995078
97058 52875

## నివాస్ న్యూస్ డిజిటల్ పేపర్ కోసం స్కాన్ చేయండి





## బస్టాండ్ లో శానిటరీ నాప్కిన్ వెండింగ్ మిషన్లు ఏర్పాటు!




హైదరాబాద్ నివాస్ న్యూస్ మే 17

తెలంగాణ రాష్ట్రంలోనే తొలిసారిగా ఆర్టీసీ బస్టాండ్‌లు, బస్ డిపోల్లో శానిటరీ నాప్కిన్ వెండింగ్ మిషన్లు ఏర్పాటు చేయనున్నట్టు మంత్రులు సీతక్క, పొన్నం ప్రభాకర్ తెలిపారు. పైలట్ ప్రాజెక్టులో భాగంగా సహేలీ స్వచ్ఛంద సంస్థ సహకారంతో తొలుత ములుగు, హనుమకొండ బస్టాండ్‌లో ఈ మిషన్లను ప్రారంభించనున్నట్టు పేర్కొన్నారు.. ఆ తర్వాత రాష్ట్రవ్యాప్తంగా అన్ని డిపోలకు విస్తరిస్తామ ని తెలిపారు. దీనికి సంబంధించిన పోస్టర్‌ను శుక్రవారం ఆవిష్కరించి మాట్లాడారు. దేశంలోనే ఆర్టీసీ బస్టాండ్‌లో తొలి సారిగా శానిటరీ నాపిన్ వెండింగ్ మిషన్లను అందుబాటులోకి తెస్తున్న రాష్ట్రంగా తెలంగాణ నిలువబోతున్నదని చెప్పారు. సహేలీ సంస్థ వ్యవస్థాపకురాలు కొమ్ము అనుపమకు ఈ సందర్భంగా అభినందనలు తెలిపారు.

## మహిళలే దేశానికి ఆదర్శం: సీఎం రేవంత్ రెడ్డి!

హైదరాబాథ్ నివాస్ న్యూస్ మే 17



మహిళలే దేశానికి ఆదర్శమని సీఎం రేవంత్ రెడ్డి, అన్నారు కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయాలన్నదే తమ లక్ష్యమని పేర్కొన్నారు జూబ్లీహిల్స్ జే ఆర్ సి కన్వెన్షన్ లో వీ హబ్ ఉమెన్స్ యాక్స్ లరేషన్ కార్యక్రమాన్ని సీఎం రేవంత్ రెడ్డి ఈరోజు ప్రారంభించా రు. అక్కడ ఏర్పాటు చేసిన స్టాళ్లను సీఎం రేవంత్ రెడ్డి పరిశీలించారు అనంతరం ఆయన మాట్లాడుతూ... మహిళల శక్తిని ప్రేరణగా తీసుకుని, రాష్ట్ర అభివృద్ధిలో కీలక పాత్ర పోషించేలా చేయడమే తమ ప్రభుత్వ ధ్యేయమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. కోటి మంది మహిళలు కోటీశ్వరులవ్వా లన్నదే తమ ప్రభుత్వ లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ మహిళా శక్తిని ఎప్పుడూ గౌరవిస్తుందని, ఆర్టీసీలో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని కల్పిస్తున్నామన్నారు. రూ. 5,200 కోట్లను మహాలక్ష్మి పథకం కింద ఆర్టీసీకి ఇచ్చామని, ఆర్టీసీ కూడా ఇప్పుడు లాభాల బాటలో నడుస్తోందని సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యానిం చారు. ఇందిరా గాంధీ మహిళా శక్తిని ప్రపంచానికి చాటిచెప్పిన ఘనత వహించిందన్నారు. మన రాష్ట్రం 1 ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా మారాలంటే, మహిళలు ఆర్థికంగా స్వావలంబులవ్వాలి. ఇందుకోసం ప్రభుత్వం ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం వంటి పథకాలు తీసుకొచ్చిందని ఆయన తెలిపారు. గ్యాస్ సిలిండర్లను రూ. 500కే అందిస్తున్నాం. అమ్మ ఆదర్శ పాఠశాలల నిర్వహణ బాధ్యతను మహిళలకు అప్పగించామని, మహిళా సంఘాలు, సొంత వ్యాపారాలు పెరిగేలా స్టార్టప్ మద్దతు ఇస్తున్నామని సీఎం రేవంత్ అన్నారు. ఈ నెల 21న ఇందిరా మహిళా స్టాళ్లను మిస్ వరల్డ్ కంటెస్టెంట్లు సందర్శించనున్నట్లు సీఎం వెల్లడిం చారు. సెర్ప్ సభ్యుల సంఖ్యను కోటి మందికి పెంచే లక్ష్యంతో ముందుకు సాగుతున్నట్లు తెలిపారు.

## 138 దేశాలతో పోటీపడి ప్రపంచంలోనే నెంబర్వన్ స్థానాన్ని దక్కించుకున్న తెలంగాణ అన్న సీఎం రేవంత్ రెడ్డి



హైదరాబాద్ నివాస్ న్యూస్ మే 17

మాదక ద్రవ్యాల నియంత్రణలో 138 దేశాలతో పోటీ పడి తెలంగాణ పోలీసు ప్రపంచంలోనే నంబర్ వన్ స్థానాన్ని సాధించడం గర్వకారణంగా ఉందని ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. 'ఎక్సలెన్స్ ఇన్ యాంటీ నార్కొటిక్స్' కేటగిరీలో మొదటి బహుమతిని అందుకున్న సందర్భంగా హైదరాబాద్ సిటీ పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ ముఖ్యమంత్రి ని మర్యాద పూర్వకంగా కలిశారు. దుబాయ్‌లో జరిగిన అంతర్జాతీయ పోలీస్ సమ్మిట్‌లో హైదరాబాద్ సీపీ ఈ బహుమతి అందుకున్నాను. ఈ సందర్భంగా కమిషనర్ గారిని ముఖ్యమంత్రి గారు అభినందించారు.

## విద్యాభివృద్ధికి సమష్టిగా కృషి చేయాలి మంత్రి పొన్నం ప్రభాకర్

### అధికారులు ప్రొటోకాల్ ? ఎంపీ రఘునందన్రావు

సిద్దిపేట జిల్లాలో నివాస్ న్యూస్ మే 17




సిద్దిపేట జిల్లా రూరల్ విద్యాభివృద్ధికి అధికారులు, ప్రజాప్రతినిధులు సమష్టిగా కృషి చేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. శుక్రవారం సిద్దిపేట కలెక్టరేట్ లో ఎంపీ మాధవనేని రఘునందన్ రావు అధ్యక్షతన దిశ కమిటీ సమావేశం నిర్వహించారు. కార్యక్రమానికి ఎమ్మెల్సీలు మల్క కొమురయ్య, అంజిరెడ్డి, కలెక్టర్ మనుచౌదరి, అడిషనల్ కలెక్టర్లు గరిమ అగర్వాల్, అబ్దుల్ హమీద్, డీఆర్డీవో జయదేవ్ ఆర్య, జిల్లా అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ ఎంపీ రఘునందన్ రావు పూలమొక్కను అందజేశారు. అనంతరం మాట్లాడుతూ.. నేషనల్ హైవేల వెంట ఇంతకు ముందు తొలగించిన చెట్ల స్థానంలో మొక్కలు నాటాలని కోరారు. అనంతరం ఎంపీ అభివృద్ధి పనులు పూర్తి చేయడంలో అధికారుల అలసత్వం, ప్రొటోకాల్ పాటించకపోవడం, అధికారుల గైర్హాజరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. దుబ్బాక మండలం చిట్టాపూర్ గ్రామంలో ఎంపీ లాడ్స్ తో చేపట్టిన పనులు పూర్తి అయిప్రారంభోత్సవ కార్యక్రమానికి అధికారులు తనకు సమాచారాన్ని ఇవ్వకపోవడం దారుణమన్నారు. రూ. కోట్లు వెచ్చించి నిర్మించిన క్యాటిల్ షెడ్స్ నిరుపయోగంగా ఉండడంపై ఆగ్రహం వ్యక్తం చేసి వెంటనే వాటిని ఉపయోగంలోకి తీసుకురావాలన్నారు. పదేళ్ల కింద తొగుట మండలం కాన్గల్ లో బ్రిడ్జి నిర్మాణం కోసం శంకుస్థాపన చేస్తే ఇప్పటి వరకు దాన్ని పూర్తి చేయకపోవడం దారుణమని వెంటనే పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలన్నారు. ఎన్సాన్ పల్లి రైతులకు, వ్యాపారులకు ఇబ్బంది కలగకుండా జాతీయ రహదారి 765 డీజీపై సిద్దిపేట లైబ్రరీ నుంచి రంగధాంపల్లి చివరి వరకు పిల్లర్స్ తో కూడిన ఫ్లై ఓవర్ నిర్మించేందుకు కేంద్రం అనుమతి ఇచ్చిందని తెలిపారు. హర్ ఘర్ సూర్య యోజన పథకం కింద దుద్దెడ గ్రామాన్ని తీసుకొని సోలార్ విద్యుత్ అందించాలని, నిర్మాణం పూర్తయి పెండింగ్ లో ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను లబ్ధిదారులకు అందించాలన్నారు. అనధికారికంగా కాంట్రాక్ట్ వర్కర్లతో పనిచేయిస్తున్న విద్యుత్ లైన్ మెన్ లు, ఏఈలపై చర్యలు తీసుకోవాలన్నారు. క్వాలిఫైడ్ డాక్టర్లు లేని, ప్రైవేట్ ఆస్పత్రులను సీజ్ చేయాలని డీఎంహెచ్ వో ను ఆదేశించారు. సిద్దిపేట మున్సిపాలిటి లో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ కోసం కేంద్రం ఇచ్చిన నిధుల వివరాలను తెలపాలని ఎంపీ కోరగా మున్సిపల్ అధికారులు కమిషనర్ అశ్రిత్ కుమార్ మీటింగ్ కు రాలేదని చెప్పడంతో ఎంపీ ఆగ్రహం వ్యక్తం చేశారు. మున్సిపల్ కమిషనర్ పై చర్యలు తీసుకోవాలని అడిషనల్ కలెక్టర్ గరిమ అగర్వాల్ను ఆదేశించారు.

దిశ కమిటీ సభ్యుడిగా నత్తి శివకుమార్

గజ్వేల్ జిల్లా స్థాయిలో కేంద్ర పథకాల అమలు, పర్యవేక్షణ, సమన్వయం లక్ష్యంగా రూపొందించిన దిశ కమిటీ సభ్యుడిగా గజ్వేల్కు చెందిన బీజేపీ నాయకుడు నత్తి శివకుమార్ నియమితులయ్యారు. శుక్రవారం ఎంపీ రఘునందన్రావు ఈ విషయాన్ని ప్రకటించారు.

లక్ష్యం చేరని ఎంపీ లాడ్స్ కథనానికి స్పందన

ఈ నెల 15న లక్ష్యం చేరని ఎంపీ లాడ్స్.. వృథా అవుతున్న నిధులు శీర్షికన వెలుగు దినపత్రికలో ప్రచురితమైన కథనంపై ఎంపీ రఘునందన్ రావు స్పందించారు. 16, 17, 18వ లోకసభ ఎంపీ లాడ్స్ నిధుల ప్రగతిపై ఆరా తీశారు. ఇప్పటివరకు నిధులు మంజూరైనవి, పనులు ప్రారంభించినవి, పూర్తయిన వాటి వివరాలను అడిగి తెలుసుకున్నారు. వెంటనే పనులకు సంబంధించిన రిపోర్టును అందజేయాలని అధికారులను ఆదేశించారు.

## ఆగస్టు 15 నుంచి ఏపీలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం.




ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ మే 17

కర్నూలు పర్యటనలో ప్రకటించిన సీఎం చంద్రబాబు. వచ్చే విద్యాసంవత్సరం నుంచి తల్లికి వందనం :చంద్రబాబు ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికీ పథకం వర్తింపు. రైతుల అకౌంట్‌లలో ఏటా రూ. 14 వేలు చొప్పున వేస్తాం. కేంద్రం ఇచ్చే రూ. 6 వేలకు అదనంగా రూ. 8 వేలు ఇస్తాం. రాయలసీమను హార్టీకల్చర్ హబ్‌గా అభివృద్ధి చేస్తా. ఓర్వకల్‌కి రైల్వే ట్రాక్ తీసుకొస్తాం : చంద్రబాబు

## నీట్-యుజి ఫలితాలను వెల్లడించవచ్చు

భోపాల్ : దేశవ్యాప్తంగా అన్ని కేంద్రాల్లో నీట్-యుజి ఫలితాలను వెల్లడించడానికి మధ్యప్రదేశ్ హైకోర్టు అనుమతించింది. ఈ ఫలితాల వెల్లడిపై తాత్కాలికంగా స్టే విధిస్తూ ఈ నెల 15న జారీ చేసిన ఆదేశాలను హైకోర్టు సవరించింది. విద్యార్థులు విద్యుత్ అంతరాయాన్ని ఎదుర్కొన్న ఇండోర్‌లో 11 కేంద్రాల్లో మాత్రం ఫలితాలు వెల్లడించరాదని పేర్కొంది. విద్యుత్ అంతరాయం వల్ల ఇబ్బందిపడిన కేంద్రాల వివరాలను రెండు రోజుల్లోగా అందజేస్తామని సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా న్యాయస్థానానికి హామీ ఇవ్వడంతో శుక్రవారం జస్టిస్ సుబోధ్ అభ్యంకర్ ఈ ఆదేశాలను సవరించారు. వైద్య విద్యనభ్యసించాలని భావిస్తున్న విద్యార్థిని ఒకరు ఈనెల 15న వేసిన పిటిషన్‌పై విచారణ జరిపిన జస్టిస్ అభ్యంకర్ దేశవ్యాప్తంగా ఫలితాల వెల్లడిపై తాత్కాలికంగా స్టే విధించారు. ఈ నెల 4న జరిగిన ఎంట్రన్స్ పరీక్ష సందర్భంగా సదరు విద్యార్థినికి సరైన వసతులు అందించడంలో అధికారులు విఫలమయ్యారని పేర్కొంది. వాతావరణం అననుకూలంగా వుండడంతో ఈ నెల 4వ తేదీన ఇండోర్‌లో చాలా ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగింది. దాంతో ఆ విద్యార్థిని హైకోర్టును ఆశ్రయించింది.

## దెబ్బకు పాకిస్తాన్ ఆర్మీ హెడ్ క్వార్టర్ మారిపోయింది !



ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ మే 17

పాకిస్తాన్ కు పీడకలలు వస్తున్నాయి. తమ ఆర్మీ బేస్‌లపై భారత్ విసిరిన బ్రహ్మోస్ మిస్సైల్స్ దాడి చేస్తున్నట్లుగా ఉలిక్కి పడుతున్నారు. ఇప్పటికే ధ్వంసం అయిన పదకొండు ఎయిర్ బేస్‌లను బాగు చేయించుకోవడానికి అప్పులు ఎక్కడ తెచ్చుకోవాలో తెలియక తంటాలు పడుతున్నారు. మిగిలిన ఆర్మీ ఇన్ ఫ్రా కూడా దెబ్బతింటే మొదటికే మోసం వస్తుంది. తాలిబన్లు, బలూచిస్తాన్లు కూడా వదిలి పెట్టరు. అందుకే పాకిస్తాన్ ఆర్మీ కీలక నిర్ణయం తీసుకుంది. పాకిస్తాన్ తమ ఆర్మీ హెడ్ క్వార్టర్ ను రావుల్పిండి నుంచి ఇస్లామాబాద్ కు మార్చేసుకుంది. రావుల్పిండి భారత్ మిస్సైళ్లకు చాలా అనువుగా ఉంది. అందుకే ఆపరేషన్ సిందూర్ లో భాగంగా అక్కడా మిస్సైళ్లు పడ్డాయి. అక్కడి నుంచి డ్రోన్లను భారత్ పైకి పంపేందుకు ఆదేశాలు ఇస్తున్న ఆర్మీ చీఫ్ మునీరా..దెబ్బకు బంకర్ లోకి పారిపోయాడు. మూడు రోజుల పాటు బయటకు రాలేదు. ఇస్లామాబాద్ అయితే..కాస్త సేఫ్ గా ఉంటుందని పాక్ ప్రభుత్వం, ఆర్మీ ఓ అభిప్రాయానికి వచ్చింది. అక్కడి ఎయిర్ బేస్ కాస్త బెటర్ గా ఉంది. అందుకే రావుల్పిండి నుంచి అన్నీ ఖాళీ చేసుకుని మెల్లగా ఇస్లామాబాద్ కు పోతున్నారని అంతర్జాతీయ మీడియా ప్రకటిస్తోంది.

## ములుగు జిల్లాలో 20 మంది మావోయిస్టులు అరెస్ట్?

ములుగు జిల్లా నివాస్ న్యూస్




మే 17 ములుగు జిల్లా పోలీసులు భారీగా మావోయిస్టులను అరెస్టు చేసి మావోయిస్టు పార్టీకి గట్టి ఎదురు దెబ్బ కొట్టారం. ములుగు జిల్లాలో మావోయిస్టులకు భారీ ఎదురు దెబ్బ తగిలింది. మావోయిస్టులపై ఆపరేషన్ కగార్ ఎఫెక్ట్ చూపిస్తుంది. సుమారు ఎనిమిది మంది మావోయిస్టు సభ్యులు లొంగిపోగా, మరో 20 మంది అరెస్ట్ అయ్యారు. తెలంగాణ-చత్తీస్ ఘడ్ సరిహద్దుల సమీపంలో గల వెంకటాపురం, వాజేడు, పేరూర్, పోలీస్ స్టేషన్ పరిధిలోగల కర్రే గుట్ట అటవీ ప్రాంతంలో భారీ ఆపరేషన్ నిర్వహించి మొత్తం 20 మంది మావోయిస్టులను అరెస్టు చేశారు. వారి దగ్గర నుంచి భారీగా ఆయుధాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఎస్పీ శబరిష్ ఎదుట వివిధ హొదాల్లో పని చేస్తున్న మావోయిస్టు పార్టీ సభ్యులు ఈరోజు లొంగిపోయారు. తెలంగాణ పోలీసుల ఎదుట లొంగిపోవడానికి నక్సలైట్లు సుముఖత చూపిస్తున్నారు. పోలీసులు నిర్వహిస్తున్న పోరు కన్నా-ఊరు మిన్న.. మన ఊరుకి తిరిగి రండి అనే కార్యక్రమంతో సత్ఫలితాలు ఇస్తున్నాయి. అయితే, లొంగిపోయిన మావోయిస్టుల మీద ఉన్న రివార్డులు 24 గంటల్లో వారీ ఆకౌంట్లో జమ చేస్తున్నా మని ఎస్పీ శబరిష్ తెలిపారు. లొంగిపోయిన మావోయి స్టులకి పునరావాసం కల్పించి అన్ని విధాల ఆదుకుంటాం అని హామీ ఇచ్చారు. వారి ఆరోగ్య సమస్యల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నాం అని పేర్కొన్నారు.

# కామ్రేడ్ ఈర్ల నరసింహ ఆశయ సాధనకు కృషి చేయాలి



నివాస్ న్యూస్ ప్రతినిధి

ఏఐవైఎఫ్ సిపిఐ ఉమ్మడి జిల్లా మాజీ కార్యదర్శి, మాజీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ ఈర్ల నరసింహ ఆశయ సాధనకు యువత కృషి చేయాలని ఏఐవైఎఫ్ వనపర్తి జిల్లా నిర్మాణ బాధ్యుడు రమేష్, జిల్లా కార్యదర్శి ఎండి కుతుబు పిలుపునిచ్చారు. తిరుపతిలో ఏఐవైఎఫ్ 17వ జాతీయ మహాసభల లో ఈర్ల నరసింహ వర్ధంతిని నిర్వహించారు. చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఉమ్మడి జిల్లాకు సుదీర్ఘకాలం కార్యదర్శిగా ఉండి పేదల పక్షాన అనేక పోరాటాలు చేశారన్నారు. బిజినేపల్లి మండలం వెలుగొండ లో రైతు కూలీల సంఘాలు పెట్టి వారిని ఏకం చేసి దొరలు భూస్వాములకు వ్యతిరేకంగా పోరాడి హక్కులు సాధించారన్నారు. 28 ఏళ్లు సుదీర్ఘకాలం గ్రామ సర్పంచ్ గా, కొంతకాలం బిజినేపల్లి వైస్ ఎంపీపీగా పని చేశారన్నారు. ప్రజలను చైతన్యం చేసే నాటకాలు, పాటలను రాసి ప్రదర్శించి ప్రజల్లో చైతన్యం నింపారన్నారు. కష్టజీవుల పక్షాన ఆయన సాగించిన సమరశీల పోరాటం యువతరానికి స్ఫూర్తి కావాలన్నారు. ఆయన ఆశయాలను సాధించడమే నిజమైన నివాళి కాగలదన్నారు. ఏఐవైఎఫ్ అధ్యక్ష కార్యదర్శులు వలివుల్ల ఖాద్రి, ధర్మేంద్ర,నాగర్ కర్నూల్ జిల్లా ఏఐవైఎఫ్ అధ్యక్ష కార్యదర్శులు ఆంజనేయులు విద్య శ్రీనివాసులు పలువురు వై ఎఫ్ నాయకులు పాల్గొన్నారు.

# దేశ భద్రతే లక్ష్యంగా ఇస్రో 101వ రాకెట్ ప్రయోగం



హైదరాబాద్, నివాస్ న్యూస్ మే 17

ఈ ఏడాది జనవరిలో 100 వ రాకెట్ ప్రయోగాల మైలురాయిని అందుకున్న ఇస్రో తరువాత రాకెట్ లాంచ్ కు సిద్ధమవుతుంది ఈనెల 18 ఆదివారం శ్రీహరికోటలోని షార్ నుంచి సీఎస్ఎల్ వీ సీ 61ను ప్రయోగించనుండగా... ఇది ఇస్రోకు 101వ రాకెట్ ప్రయోగం కానుంది. దీని ద్వారా భూ పరిశోధన ఉపగ్రహం రీశాట్ 18ను కక్ష్యలోకి ప్రవేశపెట్టనున్నారు. శనివారం ఉదయం 7:59 గంటలకు ఈ మిషన్ కౌంట్ డౌన్ ప్రారంభం కానుంది. నిరంతరంగా 22 గంటల పాటు కొనసాగిన తర్వాత ఆదివారం ఉదయం 5:59 గంటలకు రాకెట్ నింగులోకి దూసుకెళ్లనుంది. ఈ ప్రయోగ ఏర్పాట్లను పర్యవేక్షించడానికి ఇస్రో చైర్మన్ నారాయణన్ గురువారం సాయంత్రమే షార్ కు చేరుకున్నారు. ఈ సారి నింగిలోకి ఎన్వీఎస్ 02 శాటిలైట్ వెళ్లనుంది. ఇది నావిక్ రెండో సిరీస్‌కి సంబంధించినది. ఇది ఇచ్చే సమాచారం.. మ్యాప్‌లకు బాగా ఉపయోగపడు తుంది. భూమి, ఆకాశం, నీటిపై ప్రయాణాలకు ఈ శాటిలైట్ దారి చూపిస్తుంది. ఇది మొత్తం 2,250 కేజీల బరువు ఉన్న శాటిలైట్. ఇది భూ కక్ష్యా మార్గంలోకి వెళ్లాక.. జీపీఎస్ సేవల్ని అందిస్తుంది.

# సరికొత్త రికార్డు సృష్టించిన భారత స్టార్ జావెలిన్ త్రో ప్లేయర్ నీరజ్ చోప్రా




హైదరాబాద్ నివాస్ న్యూస్ మే 17

తొలిసారి తన కెరీర్ లో 90 మీటర్ల మార్కును అధిగమించిన నీరజ్ చోప్రా ఖతార్ వేదికగా జరుగుతున్న దోహా డైమండ్ లీగ్ మూడో రౌండ్ లో 90.23 మీటర్లు విసిరిన నీరజ్ చోప్రా జర్మనీ ప్లేయర్ వెబర్ చివరి రౌండ్ లో 91.06 మీటర్లు విసిరి మొదటి స్థానంలో నిలువగా నీరజ్ రెండో స్థానంతో సరిపెట్టుకున్నాడు

# నాటికలను ప్రోత్సహించడం అభినందనీయం

దర్శి : నేటి కాలంలో నాటికలను ప్రోత్సహించటం అభినందనీయమని టిడిపి దర్శి నియోజక వర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ తెలిపారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో దర్శనాపురి నాటకకళాపరిషత్తు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 12వ నాటక పోటీలను డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి జ్యోతి ప్రజ్వలన చేసి శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా చైతన్య కళాభారతి కరీంనగర్ వారు ప్రదర్శించిన ఖరీదైన జైలు నాటిక, అమరావతి ఆర్ట్స్ గుంటూరు వారు ప్రదర్శించిన చిగురు మేఘం నాటిక అందరిని అలరించాయి.ఈ కార్యక్రమంలో ఎఎంసి చైర్మన్ దారం నాగవేణి సుబ్బారావు, దర్శనాపురి నాటకళాపరిషత్తు కార్య వర్గ సభ్యులు డాక్టర్ ప్రసాద్ రెడ్డి పి. గాలయ్య. ధని రెడ్డి వెంకటరెడ్డి, జివి.కీర్తి, రంగారావు మార్తుల వెంకటేశ్వర రెడ్డి, మోషే పాల్గొన్నారు

# కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణానికి సంబంధించి లోపాలు




భూపాల్ పల్లి జిల్లా నివాస్ న్యూస్ మే 17

వైఫల్యాలపై విచారణ జరుపుతున్న జస్టిస్ పినాకి చంద్రఘోష్ కమిషన్ ఈ నెలాఖరులోపు (ఈనెల 22వ తేదీ తర్వాత) నివేదికను ప్రభుత్వానికి అందించనుంది. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల డిజైన్, నిర్మాణం, నాణ్యత, నిర్వహణ అంశాలపై ఇప్పటికే విచారణ పూర్తయినందున నివేదికకు తుది మెరుగులు దిద్దే పనిలో నిమగ్నమైంది. కమిషన్ ఇప్పటికే విజిలెన్స్, జాతీయ ఆనకట్టల భద్రత సంస్థ (ఎన్‌డీఎసఏ) నివేదికలను పరిశీలించి, అన్ని అంశాలను పరిగణలోకి తీసుకుంది.సాంకేతిక, ఆర్థిక, విధానపరమైన అంశాలపై సంబంధిత ఇంజనీర్లు, ఉన్నతాధికారులు, సిబ్బందిని విచారించింది. దీంతో పాటు పత్రాలతో కూడిన ఆధారాలు, వివిధ సమావేశాల మినిట్స్ తనకు చేరడంతో ఇక వాటినే ఆధారం చేసుకొని ప్రభుత్వానికి నివేదిక అందించాలని కమిషన్ నిర్ణయించింది. కాగా, విచారణకు మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి హరీశ్‌రావు, ఈటల రాజేందర్‌లను పిలువాలని మొదట భావించిన కమిషన్.. ఆ తర్వాత ప్రస్తుత పరిస్థితుల్లో వారిని పిలువాల్సిన అవసరం లేదన్న అభిప్రాయానికి వచ్చినట్లు తెలుస్తోంది. దీంతో నివేదికను త్వరితగతిన సిద్ధం చేసి ప్రభుత్వానికి అందించేందుకు చర్యలు చేపట్టింది.

# వడ్ల కొనుగోలును వేగవంతంగా పూర్తి చేయాలి అధికారులకు మంత్రి కీలక ఆదేశాలు




హైదరాబాద్ నివాస్ న్యూస్ మే 17

హైదరాబాద్ డా.బి.ఆర్ అంబేద్కర్ సచివాలయం నుండి రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు, రవాణా శాఖ మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణ రావులు యాసంగి ధాన్యం సేకరణ పై జిల్లా కలెక్టర్లు,అదనపు కలెక్టర్లు, సంబందిత అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వడ్ల కొనుగోలు విషయంలో ప్రతి రైతు ఇబ్బందిపడకుండా, నష్టపోకుండా ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యాన్ని సేకరిస్తుందని, ఇప్పటికే ధాన్యం కొనుగోలు చివరి దశలో ఉందని, ఇంకా రానున్న పది పదిహేను రోజుల్లో ధాన్యం కొనుగోలు ప్రక్రియ పూర్తవుతుందని ఈ మధ్యలో అనుకోని వర్షాల వల్ల, అధిక ఉష్ణోగ్రతల వల్ల రైతులకు ఇబ్బందులు కలుగకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని మంత్రి అధికారులకు సూచించారు. రాష్ట్రంలోని జిల్లాలో కొనుగోలు చేసిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల ద్వారా మిల్లులకు త్వరగా తరలించేలా అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టాలని అదే విధంగా వర్షాలు పడుతున్నందున వడ్ల కొనుగోలు కేంద్రాలలో సరిపడా టార్పాలిన్లను అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని, గన్ని బ్యాగులు అందుబాటులో ఉండేలా చూసుకోవాలని అన్నారు.ఈ ప్రభుత్వం రైతుల పక్షపాతి అని రైతుల వద్ద కొనుగోలు చేసిన ధాన్యానికి 48 గంటలలో రైతుల ఖాతాలలో జమ చేయాలని అధికారులను ఆదేశించారు. అదే విధంగా సన్న వడ్లకు బోనస్ ను అందజేస్తుందని అన్నారు. కొన్ని చోట్ల ధాన్యం కొనుగోలు కేంద్రాలపై ప్రచురితమైన వార్తలపై ఎప్పటికప్పుడు అధికారులు సమీక్షిస్తూ తప్పుడు వార్తలపై స్పందించి వాస్తవాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని అన్నారు.జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలు నుండి జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ ) కె.వీరాబ్రహ్మాచారి, సంబంధిత అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ వివరిస్తూ గత సీజన్ తో పోలీస్తే ఈ సారి కొనుగోలు నాలుగింతలు పెరిగిందన్నారు. అందుకు తగినట్లుగా జిల్లాలో ఇప్పటి వరకు సుమారు 1 లక్షా 16 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేశామని, సుమారు 1 లక్షా 03 వేల ధాన్యాన్ని మిల్లులకు తరలించామని, ధాన్యం కొనుగోళ్ల విషయంలో ప్రత్యేకంగా అధికారులు నియమించి రవాణా తదితర ఏర్పాట్లపై పకడ్బందీ చర్యలు తీసుకున్నామని నిత్యం పర్యవేక్షణ చేస్తూ ఎక్కడ జాప్యం లేకుండా ఇబ్బందులు లేకుండా జిల్లా వ్యాప్తంగా చర్యలు తీసుకున్నామని ఆయన వివరించారు,ఈ వీడియో కాన్ఫరెన్స్ లో డిఆర్డిఎ మధుసూదన రాజు, డిసిఓ వెంకటేష్వర్లు, డిఎస్ఓ ప్రేం కుమార్, డిఎంసివిల్ సప్లై అధికారి కృష్ణవేణి, డి.ఎ.ఓ విజయ నిర్మల, డిహెచ్ఓ మరియన్న, ట్రాన్స్పోర్ట్ అధికారి సాయి చరణ్, తదితరులు పాల్గొన్నారు.

# రాత్రి వేళల్లో - కలప అక్రమ రవాణా..!

నివాస్ న్యూస్ ప్రతినిధి

వేపాడ (విజయనగరం) : వేపాడ మండలంలో ఏ విధమైన ప్రభుత్వ అనుమతులు లేకుండా టేకు, మామిడి, తుమ్మ, అకేసియా, నేరేడు చెట్లను నరికి వేసి రాత్రి సమయాల్లో వాహనాలపై తరలించుకుపోతున్నారు. గబ్బిరాజుపేట, కరకవలస, వేపాడ, వీలు పరితి, కడకొండదుంగాడ గ్రామాల నుండి నిత్యము అత్యంత విలువైన కలపను నరికివేసి తరలించి అక్రమార్కులు సొమ్ము చేసుకుంటున్నారు. ప్రభుత్వం నిత్యము మొక్కలు నాటి పచ్చదనాన్ని పెంచండి అని చెబుతూ మాటలకే పరిమితమయ్యింది తప్ప ఆచరణలో మాత్రం ఇసుమంతైనా కాన రాలేదు. పచ్చదనాన్ని కాపాడడంతోపాటు వన సంరక్షణకు అటవీ శాఖ అధికారులకు వేలాది రూపాయలు వెచ్చించి వేతనాలు ఇచ్చినప్పటికీ, అక్రమార్కులకు అడ్డుకట్టు వేయకుండా వారితో చేతులు కలిపి సొమ్ము చేసుకోవడంలో ముందుంటున్నారని స్థానిక ఆరోపణ. ఎవరైనా చెట్లు నరికి వేస్తున్నారని అధికారులకు సమాచారం ఇస్తే ఆ రోజంతా పరిశీలనకు రాకుండా మరుసటి రోజు వచ్చి ఇక్కడ ఏమీ లేవు అని చేతులు దులుపుకుంటున్నారు. జరుగుతున్న పరిణామంపై గ్రామ రెవెన్యూ అధికారిని వివరణ కోరగా ఈ మధ్యకాలంలో తాము ఎవరికి చెట్లు నరకడానికి అనుమతులు ఇవ్వలేదని చెబుతున్నారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి పరిశీలించి అటవీ అధికారులపైన, అనుమతులు లేకుండా చెట్లు నరికి తరలించిపోతున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆ గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

# రైల్వే స్టేషన్ అభివృద్ధి పనుల్లో వేగం పెంచాలి అరుణ్ కుమార్ జైన్!

వరంగల్ జిల్లా నివాస్ న్యూస్ మే 17



అమృత్ భారత్ పథకంలో భాగంగా వరంగల్ రైల్వే స్టేషన్ లో చేపడుతున్న ఆధునికరణ పనుల్లో వేగవంతం పెంచాలని దక్షిణ మధ్య రైల్వే జీఎం అరుణ్ కుమార్ జైన్, అధికారులను ఆదేశించారు వరంగల్ చేరుకున్న ఆయన అధికారులతో సమావేశమై అభివృద్ధి పనులను జీఎం పరిశీలించి తగు సూచనలు చేశారు. ఈనెల 22న ప్రధానమంత్రి నరేంద్ర మోడీ వర్చువల్ గా రైల్వే స్టేషన్ ప్రారంభించనున్న నేపథ్యంలో సౌత్ సెంట్రల్ రైల్వే జీఎం అరుణ్ కుమార్ జైన్ ఏర్పాట్లను పరిశీలించి అధికారులతో మాట్లాడి అందుకు తగ్గ ఏర్పాట్లను పర్యవేక్షించారు. వరంగల్ రైల్వే స్టేషన్ ను నూతన హంగులతో పునరుద్ధరించారు.ఎయిర్ పోర్టును తలపించే విధంగా వసతులు కల్పించారు. లిఫ్టులు ఎస్కలేటర్లు, ర్యాంపులు విశాలమైన ఫోటో బ్రిడ్జి నిర్మాణం చేపట్టారు. కాకతీయుల కళా వైభ వాన్ని ప్రతిబించే విధంగా నిర్మాణ శైలిని పూర్తి చేశారు. అత్యంత ఆధునికమైన వసతులతో ప్రయాణికులకు సేవలు అందించేందుకు వరంగల్ రైల్వే స్టేషన్ ముస్తాబైంది. అమృత్ భారత్ స్టేషన్స్ స్కీం కింద కేంద్ర ప్రభుత్వం 25కోట్ల నిధులతో భవ నాన్ని ఆధునీకరించారు.

# నగరంలో పార్కుల సంఖ్య తగ్గుతుంది - కబ్జాలు, అక్రమ వసూళ్లపై సర్దార్ రవీందర్ సింగ్ ఆగ్రహం

కరీంనగర్, నివాస్ న్యూస్ మే 17



కరీంనగర్ నగరంలో పార్కుల కబ్జాలు, గ్రామ పంచాయతీ భూములపై పెరుగుతున్న అక్రమాలపై మాజీ మేయర్, తెలంగాణ రాష్ట్ర సివిల్ సప్లయ్ కార్పొరేషన్ చైర్మన్ సర్దార్ రవీందర్ సింగ్ తీవ్రంగా స్పందించారు. ఈ మేరకు ఆయన మీడియా సమావేశం నిర్వహించి కీలక వ్యాఖ్యలు చేశారు. సంస్థాగత స్థాయిలో అవినీతి బహిర్గతం చేస్తూ, ఒక్కో క్లబ్‌కు మూడు కోట్ల వరకు వసూళు చేయడం సిగ్గుచేటు అంటూ విమర్శలు గుప్పించారు. గతంలో 42 పార్కులు ఉన్న నగరంలో ఇప్పుడు కేవలం 35 పార్కులే మిగిలి ఉన్నాయన్న సర్దార్, పార్కుల స్థలాలను క్లబ్‌లుగా మార్చి భారీ స్థాయిలో దోచుకుంటున్నారని ఆరోపించారు. క్రీడా అభివృద్ధి పేరిట మున్సిపల్ స్థలాల్లో తాళాలు వేసిన తీరుపై కూడా ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎల్ఆర్ఎస్ పేరిట నగర ప్రజల నుంచి వేల కోట్లు వసూలు చేయడం సిగ్గుచేటు. గతంలో వసూలు చేసిన డబ్బులు తిరిగి ఇచ్చేయాలి. అవినీతిపరులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి అని డిమాండ్ చేశారు గ్రామ పంచాయతీ భూముల ఎఫ్ ఎల్ టి లిస్ట్ ఇప్పటికీ సిద్ధం కాకపోవడాన్ని తప్పుపడుతూ, అధికారులు కనీస బాధ్యత తీసుకోవడం లేదని మండిపడ్డారు.ప్రభుత్వ భూముల్లో జరుగుతున్న కబ్జాలు, మార్కెట్ స్థలాల ఆక్రమణలు సుప్రీంకోర్టు ఆదేశాలను కూడా త్రివియల్ గా తీసుకుంటున్న తీరు ప్రజాస్వామ్యానికి ప్రమాదకరం అని ఆయన హెచ్చరించారు. ఇప్పటికే ఉన్న మార్కెట్ ను పట్టించుకోకుండా మరో మార్కెట్ నిర్మించడం వెనుక ఉన్న దోపిడీ వ్యూహాన్ని భయపెడుతున్నాయన్నారు. శవాలపై కూడా రాజకీయాలు చేయడాన్ని ఖండిస్తూ,దేశంలో ఎక్కడా లేని విధంగా కేవలం ఒక్క రూపాయికే అంత్యక్రియల పథకాన్ని మేమే ప్రారంభించాం. దానిపై కూడా రాజకీయాల పరంపర కొనసాగడం దురదృష్టకరం అని వ్యాఖ్యానించారు. ఉద్యమకారుడిగా ఎన్నో అరెస్టులు ఎదుర్కొన్నా, బెదిరింపులకు భయపడకుండా ప్రజల సమస్యలపై పోరాడుతున్నా. ఇకనైనా జిల్లా కలెక్టర్, కమిషనర్‌లు స్పందించి చర్యలు తీసుకోవాలి. లేదంటే ఊరుకునేది లేదు అని హితవు పలికారు.

# మునుపెన్నడూ ఇలా లేదుసిద్ధంగా ఉండండి విద్యుత్ శాఖ అధికారులకు సీఎంరేవంత్ కీలక ఆదేశం!

హైదరాబాద్ నివాస్ న్యూస్ మే 17 హైదరాబాద్ గతంలో ఎన్నడూ లేనంతగా రాష్ట్రంలో విద్యుత్తు డిమాండ్ పెరిగిన నేపథ్యంలో భవిష్యత్తు అంచనాలు, అవసరాలకు తగినట్లుగా విద్యుత్తు సరఫరా చేసేందుకు సిద్ధంగా ఉండాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. మునుపెన్నడూ లేని విధంగా రాష్ట్రానికి వెల్లువెత్తిన పెట్టుబడులు, రాబోయే రోజుల్లో తెలంగాణలో జరగబోయే పారిశ్రామిక అభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని విద్యుత్ ప్రణాళిక తయారు చేసుకోవాలని దిశానిర్దేశం చేశారు. జూబ్లీహిల్స్‌లోని తన నివాసంలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్కతో కలిసి ఇంధన శాఖ ఉన్నతాధికారులతో సీఎం రేవంత్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులకు సీఎం రేవంత్ పలు కీలక సూచనలు చేశారు. పరిశ్రమలతో పాటు గ్లోబల్ కెపాబులిటీ సెంటర్లు , డేటా సెంటర్లు, మాస్ ట్రాన్స్‌పోర్టేషన్ (మెట్రో, ఎలక్ట్రికల్ వెహికిల్స్) దృష్టిలో ఉంచుకొని పునరుత్పాదక విద్యుత్‌పై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని సూచించారు. రానున్న రోజుల్లో విద్యుత్ అవసరాలను ముందస్తుగా అంచనా వేసి రోడ్‌మ్యాప్ సిద్ధం చేసుకోవాలన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనులు, ప్రతిష్టాత్మక ప్రాజెక్టుల వల్ల వచ్చే మూడేండ్లలో విద్యుత్ డిమాండ్ పెరుగుతుందని అధికారులను అప్రమత్తం చేశారు. భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా మూడేండ్ల విద్యుత్తు ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని చెప్ప కేసీఆర్,హరీశ్?కు కాళేశ్వరం కమిషన్ విచారణ తప్పినట్టేనా.? గత ఏడాదితో పోలిస్తే విద్యుత్ డిమాండ్ 9.8 శాతం పెరిగింది. గతంలో ఎన్నడూ లేని




విధంగా రికార్డు స్థాయిలో ఈ సంవత్సరం విద్యుత్ డిమాండ్ పెరిగింది. అయినప్పటికీ అంతరాయం లేకుండా నాణ్యమైన విద్యుత్‌ను అందించడంలో రాష్ట్ర ప్రభుత్వం ఆదర్శంగా నిలిచిందని అన్నారు. ఈ ఏడాది విద్యుత్ డిమాండ్ అత్యధికంగా 17,162 మెగావాట్లకు చేరుకుంది. ఈ డిమాండ్ 2025-26 లో 18,138 మెగావాట్లు, 2034.35 నాటికి 31,808 మెగావాట్లకు పెరుగుతుందని, ఆ మేరకు అవసరాలు, అంచనాలను అధికారులు ఈ సందర్భంగా ముఖ్యమంత్రికి వివరించారు. ప్రధానంగా క్లీన్ ఎనర్జీ, పంప్డ్ స్టోరేజ్‌పైన దృష్టి సారించాలని సీఎం చెప్పారు. ఫ్లోటింగ్ సోలార్ విద్యుత్ ఉత్పత్తికి ఉన్న అన్ని అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి. కొత్తగా అమల్లోకి తెచ్చిన క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ పాలసీపైన దృష్టి సారించాలి. విద్యుత్ ఉత్పత్తిలో ప్రఖ్యాతిగాంచిన ప్రపంచ దిగ్గజ సంస్థలకు అవకాశం ఇవ్వాలని సూచించారు. రాష్ట్రంలో నిర్మించే నీటిపారుదల ప్రాజెక్టుల విద్యుత్, మెట్రో విస్తరణ, రైల్వే లైన్లు, ఇతర మాస్ ట్రాన్స్‌పోర్ట్‌ల విద్యుత్ అవసరాలను పరిగణనలోకి తీసుకోవాలని చెప్పారు. గ్రేటర్ హైదరాబాద్‌తో పాటు ఇతర కార్పొరేషన్ల విద్యుత్, కొత్తగా ఏర్పాటు చేయబోయే డేటా సెంటర్లు, పారిశ్రామిక వాడలకు కావాల్సిన విద్యుత్ అవసరాలను దృష్టిలో ఉంచుకోవాలని చెప్పారు. జీసీసీ హబ్?గా హైదరాబాద్ దేశంలో అందరి దృష్టిని ఆకర్షిస్తోందని అన్నారు. భవిష్యత్తులో డేటా సెంటర్ల హబ్‌గా మారబోతుందని, హైదరాబాద్‌లో డేటా సిటీ ఏర్పాటు చేయబోతున్నామని ముఖ్యమంత్రి అన్నారు. అవుటర్ రింగ్ రోడ్డు నుంచి రీజనల్ రింగ్ రోడ్డు వరకు రేడియల్ రోడ్లు, శాటిలైట్ టౌన్ షిప్‌లకు కావాల్సిన విద్యుత్ అవసరాలపైన హెచ్ఎండీఏ తో సమన్వయం చేసుకోవాలని సూచించారు. క్షేత్రస్థాయిలో విద్యుత్ డిమాండ్‌కు అనుగుణంగా సబ్ స్టేషన్లను అప్ గ్రేడ్ చేసుకోవాలి. విద్యుత్ లైన్ల ఆధునీకరణ పైన దృష్టి సారించాలి. ఫ్యూచర్ సిటీలో టవర్లు, పోల్స్, లైన్స్ ఏవీ బహిరంగంగా కనిపించకుండా పూర్తి భూగర్భ విద్యుత్ లైన్లు ఏర్పాటు చేయాలన్నారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో స్మార్ట్ పోల్స్‌ను ప్రయోగాత్మకంగా ఏర్పాటు చేయాలని, ముఖ్యంగా సెక్రెటేరియట్, నెక్లెస్ రోడ్, కేబీఆర్ పార్క్ వంటి ప్రాంతాల్లో ముందుగా ప్రయత్నించాలని చెప్పారు. 160 కిలోమీటర్ల అవుటర్ రింగ్ రోడ్ పొడవునా సోలార్ విద్యుత్ వినియోగించుకునే ప్రణాళిక ఉండాలని, జీహెచ్ఎంసీ పరిధిలోని పుట్‌పాత్‌లు, నాలాలపై సోలార్ విద్యుత్ ఉత్పత్తికి ఉన్న అవకాశాలను పరిశీలించాలని అధికారులకు సూచించారు.

# నాటు సారా విక్రయిస్తే కఠిన చర్యలు

పుల్లలచెరువు : నాటుసారా వల్ల ఆరోగ్యానికి, కుటుంబ జీవనానికి తీరని నష్టం కలుగుతోంది. ఇటువంటి అసాంఘిక కార్యకలాపాలపై ఇకపై ఎటువంటి సహనం ఉండదని ఎక్సైజ్ శాఖ అధికారులు గట్టిగా హెచ్చరించారు. యర్రగొండపాలెం ఎక్సైజ్ శాఖ పరిధిలోని పుల్లలచెరువు మండలంలో గల చిన్న పిఆర్సి, పెద్ద పిఆర్సి తండాలలో శుక్రవారం నవోదయం 2.0 కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎక్సైజ్ సీఐ శ్రీనివాసులు మాట్లాడుతూ నాటు సారా తాగడం వల్ల లివర్ సమస్యలు, కిడ్నీ సమస్యలు, మానసిక స్థిరత్వం కోల్పోవడం లాంటి అనేక దుష్పరిణామాలు వస్తాయన్నారు. దీనిని తయారు చేసినా, అమ్మినా కఠిన జైలుశిక్ష తప్పదని స్పష్టంగా హెచ్చరించారు. గతంలో నేరాల్లో ఉన్నవారు మారాలి. సమాజంలో విలీనం అయి చక్కటి జీవితం ప్రారంభిం చాలి.

# నేడు కర్నూలులో సీఎం చంద్రబాబు నాయుడు పర్యటన!



**అమరావతి నివాస్ న్యూస్ మే 17**

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయు డు,ఈరోజు కర్నూలులో పర్యటించనున్నారు నగరంలో నిర్వహిస్తున్న స్వర్ణాంధ్ర– స్వేచ్ఛాంధ్ర, కార్యక్రమంలో పాల్గొన నున్నారు. ఆయన ఉదయం 11:25 గంటలకు కర్నూలు విమా నాశ్రయానికి చేరుకుంటారు అక్కడి నుంచి రోడ్డు మార్గంలో బయలుదేరి 11 35 గంటలకు సి క్యాంపు రైతు బజార్ కు చేరుకుం టారు అక్కడ కూరగాయల వ్యర్థాలను ఎరువుగా మార్చే ప్రక్రియను పరిశీలిస్తారు. ఇక, సీఎం చంద్రబాబు కర్నూలు సీ క్యాంపు రైతు బజార్‌ను పరిశీలించి స్థానికులతో ముఖాముఖి మాట్లాడతారు. కేంద్రీయ విద్యాలయ వద్ద స్వచ్ఛ ఆంధ్ర – స్వర్ణాం ధ్ర పార్క్‌కి శంకుస్థాపన చేస్తారు. కేంద్రీయ విద్యాలయ వద్ద ప్రజావేదికలో పాల్గొని స్థానికులతో ముచ్చటిస్తారు. మరోవైపు, టీడీపీ కార్యకర్తల సమావేశం లోనూ పాల్గొననున్న సీఎం చంద్రబాబు.. ఎన్నికల్లో పార్టీ గెలుపునకు కృషి చేసిన వారికి అభినందన లు తెలపడంతో పాటు.. ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లే విధంగా దిశానిర్దేశం చేయనున్నారు.. ఇక, సీఎం చంద్రబాబు పర్యటనకు అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు..

# ముస్లాయిపల్లి గ్రామ మాజీ సర్పంచ్ కు ఎమ్మెల్యే నివాళి.



న్యూస్ ప్రతినిధి.నారాయణపేట జిల్లా మక్తల్.మండలం ముస్లాయిపల్లి గ్రామ మాజీ సర్పంచు గోవింద్ మృతి చెందారు. ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి శనివారం పార్థివదేహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. అంత్యక్రియలకు ఆర్థిక సహాయం చేశారు. సర్పంచ్ గా గోవింద్ గ్రామానికి చేసిన సేవలను కొనియాడారు. కుటుంబానికి అండగా ఉంటామని భరోసా కల్పించారు. కార్యక్రమంలో నాయకులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# వివాదం లో చిక్కుకున్న మహిళా సిఐ




**అనంతపురం జిల్లా నివాస్ న్యూస్ మే 17**

అనంతపురం ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ లో సీఐ అటెండర్ మధ్య పంచాయతీ రచ్చకెక్కింది కళ్యాణదుర్గం ఎక్సైజ్ సీఐ హసీనా భాను తాజాగా వివాదంలో చిక్కుకున్నారు సిఐ హసీనాబాను అటెండర్ ను చెప్పుతో కొట్టిన సంఘటన వివాదంగా మారింది రెండు రోజుల క్రితం జరిగిన ఈ ఘటన ఆలస్యంగా ఈరోజు వెలుగులోకి వచ్చింది. వివరాల ప్రకారం కళ్యాణదుర్గం ఎక్సైజ్ సీఐ హసీనా భాను అటెండర్ మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది, తన పేరు చెప్పి వైన్ షాపుల వద్ద డబ్బులు వసూల్ చేస్తున్నారంటూ అటెండర్ పై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ విషయమై తమకేమీ తెలియదని సదరు అటెండర్ ఆమెతో వాగ్వాదానికి దిగాడు ఈ క్రమంలో ఇద్దరి మధ్య మాట మాట పెరిగి ఆగ్రహానికి లోనైనా సిఐ హసీనా భాను అటెండర్ ను చెప్పుతో కొట్టారు. దీనికి సంబంధించిన వీడియో బయటకు వచ్చింది. దీంతో సిఐ భాను చిక్కుల్లో పడినట్లు తెలుస్తుంది.

# ప్రముఖ సింగర్ కన్నుమూత



**హైదరాబాద్ నివాస్ న్యూస్ మే 17**

అస్సాం సినీ పరిశ్రమలో తీవ్ర విషాదం చోటు చేసుకుంది, ప్రముఖ అస్సామీ సింగర్ గాయత్రి హజారికా( 44 )ఈరోజు ఉదయం కన్నుమూశారు. గత కొంతకాలంగా పెద్ద ప్రేగు క్యాన్సర్ తో బాధప డుతున్న ఆమె గువహతి లోని నేమ్ కేర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఈరోజు తెల్లవారుజామున తుది శ్వాస విడిచారు. ఆమె అకాల మరణం పై అస్సాం సీఎం హిమంత బిశ్వ శర్మ నివాళి అర్పించారు..ఆమె మరణం అస్సామీ సంగీతానికి తీరని లోటు' అని ఆయన తెలిపా రు. అలాగే పలువురు సినీ, సాంస్కృతిక ప్రముఖులు, అభిమానులు సంతాపం వ్యక్తం చేస్తున్నారు. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తున్నారు. సరా పాటే పాటే నామే జోనాక్ నాశిల్ బనత్ ఆబేలిర్ హెంగులీ ఆకాశే' పాటలతో అస్సామీ సంగీత రంగంలో మంచి గుర్తింపు సంపాదించుకున్న గాయత్రి హజారికా 'యేతియా జోనాక్ నామిశిల్,మాతో ఏజాక్ బరషున్'తోమాలై మోర్ మరమ్' వంటి పాటలు ఆలపించింది.

# ఈనెల 23 తర్వాత రైతుల ఖాతాల్లోకి డబ్బులు



**హైదరాబాద్ నివాస్ న్యూస్ మే 17**

తెలంగాణ రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న రైతు భరోసా సాయాన్ని పూర్తి చేయడానికి ప్రభుత్వం వేగంగా కసరత్తు చేస్తోంది. ఇప్పటివరకు మూడు నుండి మూడున్నర ఎకరాల వరకు భూమి కలిగిన రైతులకు మాత్రమే పెట్టుబడి సాయం అందిన విషయం తెలిసిందే. అయితే, ఇంకా ఎక్కువ భూములు కలిగిన రైతులు సాయం పొందలేదని, దీనిపై ప్రభుత్వం దృష్టి సారించినట్లు సమాచారం.

రైతుల ఖాతాల్లోనూ రైతు భరోసా డబ్బులు జమ

ఈనెల 23వ తేదీ తర్వాత నాలుగు ఎకరాలు లేదా అంతకన్నా ఎక్కువ భూమి కలిగిన రైతుల ఖాతాల్లోనూ రైతు భరోసా డబ్బులు జమ చేయాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు సమాచారం. రైతు భరోసా పథకం కింద ప్రతి ఎకరాకు రూ. 6వేలు పెట్టుబడి సాయంగా ప్రభుత్వం అందిస్తోంది. ఈసారి సమగ్రంగా అన్ని స్థాయిల రైతులకు న్యాయం జరగేలా చర్యలు తీసుకుంటున్నట్లు వ్యవసాయ శాఖ వర్గాలు చెబుతున్నాయి.

విడతలవారీగా సాయం

రైతుల ఆర్థిక స్థితిని బలోపేతం చేయడం, విత్తనాలు, ఎరువులు, ఇతర సాగు అవసరాలకు ముందుగానే నిధులు అందించడం లక్ష్యంగా ఈ పథకం కొనసాగుతోంది. గతంలో ఏకకాలంలో అందని రైతులకు విడతలవారీగా సాయం ఇవ్వడం ద్వారా వ్యవసాయ ఖర్చులకు ఉపశమనం కలిగించాలన్నదే ప్రభుత్వ ఉద్దేశం. రైతులు పొలాల్లో సాగు పనుల్లో నిమగ్నమవుతున్న ఈ సమయంలో, ఈ నిధులు వారికెంతో ఉపయోగపడతాయని అంచనా.

# వ్యక్తిని నదిలోకి లాక్కెళ్లిన మొసలి



నివాస్ న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గ0.కృష్ణ మండలం కుసుమూర్తిలో ఓ వ్యక్తిని మొసలి నీటిలోకి లాక్కెళ్లింది. స్థానికులు తెలిపిన వివరాలు.. కుసుమూర్తి.గ్రామానికి చెందిన హనుమంతు 60.తన పొలానికి నీళ్లు పెట్టేందుకు వెళ్లాడు. సమీపంలోని భీమనది దగ్గర ఉన్న మోటారు పనిచేయకపోవటంతో అక్కడికెళ్లి మరమ్మతులు చేస్తున్నాడు. అకస్మాత్తుగా అతడిపై మొసలి దాడి చేసి లాక్కెళ్లింది. విషయం తెలుసుకున్న పోలీసులు, గ్రామస్థులు పడవల ద్వారా ఆయన ఆచూకీ కోసం గాలిస్తున్నారు.

## దాహార్తి తీర్చేందుకే చలివేంద్రాలు : ఎంపీడీవో రాజు

**నివాస్ న్యూస్ ప్రతినిధి**

ఆలమూరు (కోనసీమ) : ఎండలు ముదురుతున్న నేపథ్యంలో వేడి గాలుల ప్రభావం నుంచి ప్రజలు జాగ్రత్తలు పాటించాలని, వారి దాహార్తి తీర్చేందుకే చలివేంద్రాలు ప్రారంభించామని ఇన్చార్జి డిఎల్పిఓ, ఎంపీడీవో ఏ.రాజు అన్నారు. ఆయన శనివారం మండల కేంద్రంలో స్థానిక టిడిపి నాయకులతో కలిసి వేర్వేరు చోట్ల చలివేంద్రాలు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల ప్రజా పరిషత్ కార్యాలయం ప్రాంగణం వద్ద కార్యాలయాలకు వచ్చే వారికి, అలాగే గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో బస్టాండ్ సెంటర్ వద్ద, వినాయకుని గుడి సమీపంలోను, అదేవిధంగా వ్యవసాయ మార్కెట్ కమిటీ వారి ఆధ్వర్యంలో కార్యాలయం వద్ద చలివేంద్రాలు అందుబాటులోకి వచ్చాయన్నారు. వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకుని ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. వేడి గాలుల తీవ్రతను సిబ్బందికి వివరించి, తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఎన్.లావణ్య కుమార్ రాజా, ఉప సర్పంచ్ చల్లా లక్ష్మీభూషణం, కూటమి సీనియర్ నాయకులు ఈదల సత్తిబాబు, వంటిపల్లి సతీష్, ఈదల నల్లబాబు, రామానుజుల శేషగిరిరావు, చల్లా బాబి, అయినవిల్లి సత్తిబాబు గౌడ్, అనసూరి గోవిందరాజు, ఆయా శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

# మళ్లీ విజృంభిస్తున్న కరోనా సింగపూర్‌లో 14 వేల కేసులు హాంకాంగ్‌లో హై అలర్ట్

**హైదరాబాద్ నివాస్ న్యూస్ మే 17**





రెండేళ్ల కిందట ప్రపంచాన్ని చుట్టేసిన కరోనా వైరస్ కోట్ల మంది ప్రాణాలను హరించంగా లక్షల కుటుంబాల్లో కన్నీటిని మిగిల్చిన సంగతి తెలిసిందే. అయితే ప్రపంచం ఆ కుదుపు నుంచి ఇంకా తేరుకోక మునుపే మరోసారి కరోనా వైరస్ కైసులు విపరీతంగా పెరగటం అందరినీ ఆందోళనకు గురిచేస్తోంది. తాజాగా ఆసియాలోని హాంకాంగ్, సింగపూర్ ప్రాంతాల్లో కరోనా కేసులు విపరీతంగా పెరుగుతున్నాయని అధికారులు హెచ్చరిస్తున్నారు. వాస్తవానికి ప్రజలు ఎక్కువగా ఉండే ఈ ఫైనాన్షియల్ హబ్ లలో పెరుగుతున్న కరోనా కేసులపై అక్కడి అధికారులు అందరినీ అప్రమత్తం చేస్తున్నారు. ఈ పరిస్థితులు చూస్తుంటే ఆసియాలో మరోసారి కోవిడ్ వేవ్ ప్రభలే ప్రమాదం ఉందని వారు హెచ్చరిస్తున్నారు. ప్రధానంగా హాంకాంగ్ నగరంలో కేసులు తారా స్థాయిల్లో పెరుగుతున్నాయని నగరంలోని సెంటర్ ఫర్ హెల్త్ ప్రొటెక్షన్ కమ్యూనికేషన్ డిసీజ్ బ్రాంచ్ అధిపతి ఆల్బర్ట్ ఔ పేర్కొన్నారు. ప్రస్తుతం చేస్తున్న కొవిడ్ టెస్టుల్లో అత్యధికంగా పాజిటివ్ రావటంతో కేసులు ఏడాది గరిష్ఠాలకు చేరాయని హాంకాంగ్ అధికారులు చెబుతున్నారు. వైరస్ తీవ్రంగా ప్రభావితం చేసిన కేసులతో పాటు మరణాల సంఖ్య కూడా భారీగా పెరిగిందని డేటా చెబుతోంది. ప్రస్తుతం 70 లక్షల మంది నివసిస్తున్న నగరంలో పరిస్థితులు చేజారి గతంలో స్థాయికి చేరలేదని అయితే కేసుల సంఖ్య వేగంగా పెరుగుతోందని వెల్లడైంది. ఇదే సమయంలో సింగపూర్ నగరంలో కూడా ఆరోగ్య మంత్రిత్వ శాఖ ఈ నెలలో కరోనా కేసులు భారీగా పెరిగినట్లు వెల్లడించింది. మార్చి 3 నాటికి కేసుల సంఖ్య 14వేల 200గా ఉన్నట్లు ప్రకటించింది. రోజూ వైరస్ భారీన పడటం కారణంగా ఆసుపత్రి పాలవుతున్న వ్యక్తుల సంఖ్య 30 శాతం వరకు పెరిగింది. అయితే ప్రస్తుతం సివియర్ కేసుల సంఖ్య చాలా తక్కువగానే ఉందని హెల్త్ అధికారులు వెల్లడించారు. ఆర్థిక వ్యవస్థలు ఇప్పుడిప్పుడే ప్యాండమిక్ కాలంలో జరిగిన నష్టం నుంచి తిరిగి కోలుకుంటున్న ప్రస్తుత సమయంలో కరోనా కేసులు మళ్లీ పెరగటం ప్రపంచ దేశాలను తిరిగి ఆందోళనల్లోకి నెట్టేస్తోంది. అయితే ప్రజలు తగిన జాగ్రత్తలు పాటిస్తూ అప్రమత్తంగా ఉండటం చాలా కీలకంగా ఆరోగ్య నిపుణులు హెచ్చరిస్తున్నారు.

# రైతు రాజీనామా

## ఆదాయ భద్రత లేని ఒకే ఒక్క వ్యక్తి రైతు

**హైదరాబాద్ నివాస్ న్యూస్ మే 17**



ఏడు దశాబ్దాల స్వతంత్ర భారతదేశంలో తన కష్టానికి తానే వెలకట్టుకునే (పంటలకు ధరలు) స్వతంత్రం రాని ఒకే ఒక వ్యక్తి రైతు. ఆదాయ భద్రత లేని ఏకైక రంగం వ్యవసాయం. వ్యవసాయదారుడు అంటేనే సమాజంలో ఒక చిన్న చూపు. ఆదాయం మాట పక్కనబెడితే కనీసం పెట్టిన పెట్టుబడి కూడా రాక, అప్పులు తీర్చే మార్గం లేక ఆత్మహత్యలు చేసుకుంటున్న రైతులను చూసి నేటి యువతరం వ్యవసాయం చేయడానికి ముందుకురావడం లేదు. ఇప్పటికే సాగు చేస్తున్న యువతరం వ్యవసాయాన్ని వదిలి వేరే ఉపాధి మార్గాన్ని వెతుక్కుంటున్నది. ఇప్పటికే వ్యవసాయానికి అత్యంత ప్రధానమైన నాగలి, ఎడ్లు, గొర్రు, కొడవలి లాంటివి ఇప్పటి తరానికి తెలవకుండా పోయింది! భవిష్యత్తులో ఆ పరికరాలను, రైతులను మ్యూజియంలో చూసే పరిస్థితి వచ్చేటట్టు ఉంది. భారత వ్యవసాయం సంక్షోభంలో లేదు, రైతు మాత్రమే సంక్షోభంలో ఉన్నాడు. మన దేశంలో ప్రతి అర్ధగంటకు ఒక రైతు ఆత్మహత్య చేసుకుంటున్నాడు. ప్రతిరోజు సుమారు 2-3 వేల మంది రైతులు వ్యవసాయరంగాన్ని వదిలి ఇతర రంగాలకు వెళ్లిపోతున్నారు. ఇంకా 40 శాతం మంది రైతులు తమకు ఇష్టం లేకున్నా, నష్టాలను మూటగట్టుకుంటూ వ్యవసాయం చేస్తున్నారు. భార్యాపిల్లలు, తల్లిదండ్రులు, సొంతూరిని వదిలిపెట్టి బయటికిపోలేక సాగు చేస్తున్నారు.

ఎన్సీఆర్బీ లెక్కల ప్రకారం.. మన దేశంలో 1995-2022 వరకు 3,97,540 మంది రైతులు, తెలంగాణలో 33,325 మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారు. ఇవి అధికారిక గణాంకాలు. 2023- 2024 సంవత్సరాల గణాంకాలను ఎన్సీఆర్బీ ఇంకా విడుదల చేయలేదు. ఈ ఆత్మహత్యల గణాంకాల్లో కౌలు రైతులు, వ్యవసాయ కూలీలు లెక్కలోకి రారు. ప్రభుత్వ లెక్కలకు అందని రైతుల ఆత్మహత్యలు ఇంకా ఎన్ని ఉన్నాయో ఒక్కసారి ఆలోచించండి.

దేశ జనాభాకు సరిపోయే ఆహారాన్ని ఉత్పత్తి చేస్తున్న వ్యవసాయ రంగం బాగానే ఉంది. కానీ, ఆ ఉత్పత్తికి మూల కారణమైన వ్యవసాయదారుడు మాత్రం రోజురోజుకు అప్పుల ఊబిలోకి కూరుకుపోతున్నాడు. అందుకే దేశవ్యాప్తంగా రైతుల ఆత్మహత్యల పరంపరను మనం నిత్యం చూస్తున్నాం. భూమి అనేది ఆకలి తీర్చే కన్న తల్లి లాంటిది. ఆ భూమి భవిష్యత్తు తరాలకు వారసత్వ సంపద! కానీ, ఇప్పుడు తెలంగాణలో భూములు రైతుల చేతుల్లో నుంచి ఇటు ఆ గ్రామస్థులు కాని, అటు రైతులు కాని వ్యక్తుల చేతుల్లోకి వెళ్లిపోయాయి. పట్టాదారు పాస్‌బుక్ ఉంటేనే రైతు అని ప్రభుత్వాలు చెప్తున్నాయి. ఒకప్పుడు భూమి అంటే పంటలు పండించే ఒక ప్రధాన సాధనం, ఒక బతుకుదెరువు, ఒక కుటుంబానికి వారసత్వ సంపద, ఒక భరోసా! ఆ గ్రామస్థుల ఆస్తి కాని భూమి అంటే పంటలు పండించే సాధనం కాదన్నట్టే. భూమి అంటే సామాజిక హోదాకు ప్రతిరూపం. ప్రభుత్వాలు ప్రవేశపెడుతున్న రైతు బీమా, రైతు బంధు/రైతు భరోసా, పన్నుల మినహాయింపు లాంటి పథకాలను ఉపయోగించుకోవడాకి ఐదు గుంటల నుంచి వందల ఎకరాల వరకు చాలామంది ఉద్యోగులు, వ్యాపారులు భూములను కొనుగోలు చేస్తున్నారు. 'మాకు భూమి ఉంది' అని చెప్పుకొని గర్వపడుతున్నారు.

ఇవాళ తెలంగాణలో రైతుల చేతుల్లో భూమి లేదు. భూమి పట్టా ఉన్నవారు రైతులు కారు. తెలంగాణలో భూమి పట్టాదారుల సంఖ్య 2018-19లో 50,23,861ఉండగా.. 2024-25లో 70,60,000కు చేరింది. పట్టాదారులు పెరుగుతున్నారు కానీ, రైతులు తగ్గుతున్నారు. భూమి ఉంటుంది కానీ, ఆ కుటుంబం వ్యవసాయం చేయదు. సిద్దిపేట జిల్లా వర్గల్ మండలం తునికి ఖల్సా గ్రామంలో ఆ గ్రామస్థులకు 1,133 ఎకరాలుంటే ఇతరులకు 1,203 ఎకరాల వ్యవసాయ భూములున్నాయి. ఇదొక ఉదాహరణ మాత్రమే. వ్యవసాయం చేసే యువకులకు పిల్లను ఇవ్వడానికి ఎవరూ ముందుకురావడం లేదంటే అతిశయోక్తి కాదు. నేటి యువతరం సెక్యూరిటీ గార్డుగానైనా పని చేయడానికి సిద్ధపడుతున్నారు కానీ, వ్యవసాయం చేయడానికి ఇష్టపడటం లేదు.

రైతు రాజీనామా చేస్తే భారతదేశానికి భవిష్యత్తు లేదు. భవిష్యత్తులో ఆహార కొరత ఏర్పడే ప్రమాదమున్నది. కాబట్టి రైతును గౌరవిద్దాం! అన్నదాతను కాపాడుకుందాం!! రైతు ఆత్మహత్యలు లేని సమాజాన్ని నిర్మించుకుందాం.

యువతరాన్ని వ్యవసాయం వైపు మళ్లించేందుకు పలు సూచనలు

మనం అన్నదాతలను గౌరవించాలి.

రైతుకు బతుకుపై భరోసా కల్పించాలి.

పెట్టిన పెట్టుబడులు తిరిగి రాబట్టుకునే పరిస్థితులు ఉండాలి.

పండిన పంటలకు లాభసాటి ధరలు కల్పించాలి. రైతులకే ధరల నిర్ణయాధికారం ఇవ్వాలి.

రుణ సౌకర్యం కల్పించాలి.

రైతు బీమాతో పాటు పంట బీమా కూడా అమలు చేయాలి.

రైతుల పిల్లలకు రిజర్వేషన్ సౌకర్యాలు కల్పించాలి.

అభివృద్ధి పేరిట రైతుల నుంచి బలవంతంగా పంట పొలాలను తీసుకోకూడదు.

ఆత్మహత్యలను నివారించాలి. బలవన్మరణాలకు పాల్పడితే ఆ కుటుంబం ఎట్లా నష్టపోతుందో అవగాహన కల్పించాలి.

రైతులు పంట ఉత్పత్తులు విక్రయించేందుకు మార్కెటింగ్ సౌకర్యం కల్పించాలి.

నకిలీ విత్తనాలను అరికట్టాలి.

ప్రభుత్వ సంక్షేమ పథకాలను నిజమైన రైతులకు అందించాలి.

వ్యవసాయ భూములు కచ్చితంగా వ్యవసాయదారులే కొనుగోలు చేసేలా చట్టాలు తీసుకురావాలి.

వ్యవసాయ రంగంపై పార్లమెంట్, అసెంబ్లీలు ప్రత్యేక సమావేశాలను నిర్వహించాలి.

# మరోసారి మానవత్వం చాటుకున్న ఏపీ హోంమంత్రి అనిత!

విశాఖపట్నం నివాస్ న్యూస్ మే 17 ఏపీ హోం మంత్రి అనిత మరోసారి మానవత్వాన్ని చాటుకున్నారు. విశాఖలో ఎయిర్ పోర్టుకు వెళుతుం డగా... తాడిచెట్లపాలెం జంక్షన్ దగ్గర రోడ్డు ప్రమాదంలో గాయపడి అచేతనంగా పడిపోయిన ఒక యువకుడిని గమనించారు. వెంటనే తన కాన్వాయ్ ని ఆపించి, ఆమె స్వయంగా సహాయక చర్యలు చేపట్టారు. మెరుగైన వైద్యం కోసం వెంటనే సమీప ఆసుపత్రికి తరలించాలని పోలీసులను ఆదేశించారు. ప్రమాదంలో స్వల్పంగా గాయపడ్డ ఓ వృద్ధురాలికి ధైర్యం చెప్పారు. ఈ ఘటన విశాఖ జిల్లాలో చోటు చేసుకుంది.



# తుని జాతీయ రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం?



**కాకినాడజిల్లా నివాస్ న్యూస్ మే 17**

కాకినాడ జిల్లా తుని, జాతీయ రహదారిపై ఆగి ఉన్న లారీని కారు ఢీ కొట్టింది. ఈ ఘటనలో కారులో ప్రయాణిస్తున్న ముగ్గురు మృతి చెందారు. మరో ఇద్దరికి గాయాల య్యాయి. మృతులంతా రాజమహేంద్రవరం అపోలో ఫార్మసీ ఉద్యోగులుగా పోలీసులు గుర్తించారు. మృతులను రాజమహేంద్ర వరానికి చెందిన గెద్దం రామరాజు, హాజరత్ వాలీ, తణుకుకు చెందిన వరాడ సుధీర్‌గా గుర్తించారు. మృతదేహాలను పోస్టు మార్టం నిమిత్తం తుని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. తీవ్రంగా గాయపడ్డ గోనా శివశంకర్, వెంకట సుబ్బారావును చికిత్స నిమిత్తం కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. నిన్న సాయంత్రం విశాఖపట్నంలో జరిగిన సమావేశానికి హాజరై కారులో తిరిగి వస్తుండగా ఈ ప్రమాదం జరిగింది. ఆగి ఉన్న లారీ విశాఖ పట్నం నుంచి మండపేటకు ఐరన్ లోడ్‌తో వెళ్తున్నట్లు సమాచారం.

# హైదరాబాద్ మెట్రో రైలు టిక్కెట్ ధరలు భారీగా పెంపు!



**హైదరాబాద్ నివాస్ న్యూస్ మే 17**

హైదరాబాద్ మెట్రో సంస్థ రైల్ టికెట్ ధరలను పెంచుతూ ఎల్అండ్‌టీ మెట్రో నిర్ణయం తీసకుంది. పెరిగిన ధరలు ఈరోజు నుంచి అమల్లోకి వస్తాయని వెల్లడించింది. ఈ మేరకు అధికారిక ప్రకటన విడుదల చేసింది. ప్రస్తుతం కనిష్ఠ ఛార్జీ రూ. 10 ఉండగా.. దాన్ని రూ. 12కు పెంచారు. ఇక గరిష్ఠ ఛార్జీ రూ. 60 ఉండగా.. దాన్ని రూ. 75కు పెంచారు. పెరుగుతున్న నిర్వహణ ఖర్చుల కారణంగా మెట్రో ఛార్జీలు పెంచినట్లు తెలు స్తోంది. కొవిడ్ మహమ్మారి కారణంగా ప్రయాణికుల సంఖ్య తగ్గడం వల్ల మెట్రో నష్టాల్లో కూరుకుపోయిం దని గతంలోనే మెట్రో అధికారులు వెల్లడించారు. దానికి తోడుగా..రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉచిత బస్సు ప్రయాణ పథకం కూడా మెట్రో రైలు ఆదాయంపై తీవ్ర ప్రభావం చూపింది. దీంతో ఛార్జీలు పెంపు ఒక్కటే మార్గంగా మెట్రో అధికారులు నిర్ణయం తీసుకున్నారు. ఈ ఛార్జీల పెంపు వల్ల మెట్రో రైలు సంస్థకు అదనంగా రూ.150 – రూ.200 కోట్ల ఆదాయం వస్తుందని అంచనా వేస్తున్నారు. ఛార్జీల పెంపు మెట్రో సేవలను కొనసాగిం చడానికి, మౌలిక సదు పాయాలను మెరుగు పరచడానికి సహాయప డుతుందని అధికారులు భావిస్తున్నారు. అయితే ఈ నిర్ణయం సామాన్య ప్రయాణికులపై ఆర్థిక భారం మోపనుంది. ఇప్పటికే నిత్యవసర ధరలు ఆకాశన్నంటుతుండగా.. మెట్రో ఛార్జీల పెంపు వారిని ఆర్థికంగా ఇబ్బంది పెట్టనుంది. కాగా, మెట్రో రైల్వేస్ చట్టం 2002లోని సెక్షన్ 34 ప్రకారం, చార్జీల సవరణ స్వరూపాన్ని సిఫార్సు చేసేందుకు హైకోర్టు మాజీ జడ్జి సారథ్యంలో ఫేర్ ఫిక్సేషన్ కమిటీ (ఎఫ్ ఎఫ్ సి) ఏర్పాటైందని మెట్రో అధికారులు ప్రకటన విడుదల చేశారు.


# వ్యవసాయ కళాశాలను సందర్శించిన దేశీ డీలర్స్



**నివాస్ న్యూస్ ప్రతినిధి**

అశ్వారావుపేట : స్థానిక వ్యవసాయ కళాశాలను శనివారం కొత్తగూడెం,ఖమ్మం కు చెందిన 80 మంది దేశీ ( డిప్లమో ఇన్ అగ్రికల్చరల్ ఎక్స్టెన్షన్ సర్వీసెస్ ఫర్ ఇన్పుట్ ) డీలర్స్ క్షేత్ర సందర్శన చేసారు. ఈ సందర్శనలో స్థానిక కళాశాల అధ్యాపకులు డాక్టర్ పి.నీలిమ,డాక్టర్ ఎన్. చరిత సమన్వయంతో కళాశాలలోని వివిధ పంటలైన కూరగాయలు,ముఖ్యంగా మునగ,మామిడి,కొబ్బరి, ఆయిల్ పామ్ గురించి విపులంగా యాజమాన్య పద్ధతుల గురించి వివరించడం జరిగింది. దీనిలో ముఖ్యంగా రైతులు ఎలాంటి పంటలు ఎలా పండించాలి, సరైన సమయంలో చేపట్టవలసిన యాజమాన్య పద్ధతులు, చీడపీడల నివారణలు, నీటి యాజమాన్యం మరియు ఎరువుల యాజమాన్యం గురించి వివరించడం జరిగింది. ముఖ్యంగా ఆయిల్ పామ్ మరియు కొబ్బరి తోటల్లో అంతర పంటలుగా ఎలాంటి పంటలు వేసుకోవచ్చు అనే అంశం గురించి చర్చించడం జరిగింది. కళాశాలలో నూతనంగా తయారుచేసిన ఇంటిగ్రేటెడ్ ఫార్మింగ్ మోడల్ గురించి దాని యొక్క ప్రాముఖ్యత గురించి తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా కళాశాలలోని ముఖ్యమైన యూనిట్స్ అయిన జీవ నియంత్రణ ల్యాబ్ భూసార పరీక్ష ల్యాబ్ మరియు వర్మీ కంపోస్ట్ యూనిట్లు సందర్శించారు.

# పోలవరం ప్రాజెక్ట్ పై ఈ నెల 28న సీఎంలతో ప్రధాని సమావేశం




**అమరావతి నివాస్ న్యూస్ మే 17**

ఏపీలోని పోలవరం ప్రాజెక్టుకు మంచి రోజులు వచ్చాయి. ప్రాజెక్టు నిర్మాణ పనుల పురోగతి పై ప్రధాని మోదీ తొలిసారి సమీక్ష జరుపనున్నారు.ఈ నెల 28వ తేదీన మధ్యాహ్నం మూడున్నర గంటలకు ఆంధ్ర, తెలంగాణ సీఎంలు చంద్రబాబు, రేవంత్రెడ్డితో పాటు ఒడిశా, ఛత్తీస్గఢ్ ముఖ్యమంత్రులు మోహన్ చరణ్ మాజీ, విష్ణుదేవ్ సాయి, ఆయా రాష్ట్రాల జల వనరుల మంత్రులు, అధికారులతో వీడియో కాన్ఫరెన్సు నిర్వహించనున్నారు.

# రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ కి ఘనంగా స్వాగతం పలికిన జిల్లా కలెక్టర్, ఎస్ పి.లు



**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ మే 17**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ కి జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ వి ఐఏఎస్, జిల్లా ఎస్.పి పి. జగదీష్ ఐపీఎస్ శనివారం ఘనంగా స్వాగతం పలికారు. స్థానిక జెఎన్టీయులో ఈరోజు జరుగుతున్న స్నాతకోత్సవం కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొనేందుకు గవర్నర్ గారు శనివారం అనంతపురం చేరుకున్నారు. రైలు మార్గంలో విచ్చేసిన గవర్నర్ గారికి జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీలు స్థానిక రైల్వేస్టేషన్లో స్వాగతం పలుకుతూ పుష్పగుచ్ఛం అందజేశారు. అనంతరం జిల్లా పోలీసు సాయుధ బలగాల బృందం గవర్నర్ గారికి స్థానిక ప్రభుత్వ అతిథి గృహంలో గౌరవ వందనం చేశారు.

# మళ్లీ మళ్లీ అదే మాట



**ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ మే 17**

భారత్–పాక్ కాల్పుల విరమణపై ట్రంప్ మరోసారి కీలక వ్యాఖ్యలు తాను జోక్యం చేసుకుని పరిస్థితిని చక్కదిద్దానని వెల్లడి వాణిజ్య చర్చలతోనే సంధి కుదిరిందని వ్యాఖ్య ట్రంప్ ప్రకటనలను ఖండించిన భారత ప్రభుత్వం.

# ఏపీ లిక్కర్ స్కాం కేసులో మూడో రోజు విచారణకు సజ్జల శ్రీధర్ రెడ్డి



**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ మే 17**


ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య పరీక్షల అనంతరం సిట్ కార్యాలయానికి శ్రీధర్ రెడ్డి కోర్టు అనుమతితో మూడు రోజుల కస్టడీకి తీసుకున్న సిట్ మొన్న, నిన్న విచారణ చేసిన అధికారులు ఇవాళ చివరి రోజు శ్రీధర్ రెడ్డిని విచారించనున్న అధికారులు.

## అందమైన నిడదవోలుకు బాటలు వేస్తాం : మంత్రి దుర్గేష్

నిడదవోలు : నిడదవోలు పట్టణాన్ని అన్ని రంగాల్లోనూ అభివృద్ధి పథంలో నిలిపేందుకు కృషి చేసి అందమైన నిడదవోలుకు బాటలు వేస్తానని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కందుల దుర్గేష్ పేర్కొన్నారు. నిడదవోలు పురపాలక సంఘం కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కేవలం 11 నెలల కాలంలోనే పట్టణంలో సుమారు రూ.106 కోట్ల నిధులతో అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు. జూన్ 1వ తేదీ నుండి గుడ్ మార్నింగ్ నిడదవోలు కార్యక్రమంతో ప్రజల సమస్యలకు పరిష్కారం చేస్తామన్నారు. గ్రీన్ కార్పొరేషన్ ద్వారా పట్టణ సుందరీకరణకు చర్యలు చేపట్టి, పట్టణంలో 250 సీసీ కెమెరాల పర్యవేక్షణకు ఏర్పాటు చేసి, ఆర్ఓబీ పూర్తికి ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నట్లు తెలిపారు.

# నేటి నుంచి 2025 ఐపీఎల్ షురూ!

**హైదరాబాద్ నివాస్ న్యూస్ మే 17**



వహల్గామ్ దాడి విరామం తర్వాత నేటి నుంచి ఐపీఎల్ 2025 తిరిగి ప్రారంభం కానుంది,ఈ రోజు ఎం. చిన్నస్వామి స్టేడియం లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ,వర్సెస్ కోల్‌కతా నైట్ రైడర్స్, ఢీకొట్టేందుకు సిద్ధమవు తుంది.. ఈ లీగ్ దశ మ్యాచ్‌లో ఆర్‌సీబీ గెలిస్తే, ప్లేఆఫ్స్‌లో దాని స్థానం పదిలం అవు తుంది. కానీ, ఈ సీజన్‌లో సొంత మైదానంలో అత్య ధిక మ్యాచ్‌ల్లో ఓడిపోయిన ఆర్‌సీబీకి, అదే మైదానంలో కేకేఆర్‌తో జరిగిన పేలవమైన రికార్డు మరో తలనొప్పిగా మారింది. నిజానికి, 2015 నుంచి ఈ మైదానంలో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు కోల్‌కతా చేతిలో వరుసగా ఓడిపోతూనే ఉంది. అంటే, శనివారం ప్లేఆఫ్‌కు చేరుకోవాలంటే ఆర్‌సీబీ 10 సంవత్సరాల చరిత్రను మార్చాల్సి ఉంటుంది. చిన్నస్వామి స్టేడియంలో కోల్‌కతా నైట్ రైడర్స్‌తో జరిగిన మ్యాచ్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ప్రదర్శన బాగాలేదు. ఈ మైదానంలో ఆడిన చివరి 5 మ్యాచ్‌ల్లో కోల్‌కతా ఆర్‌సీ బీపై విజయం సాధించింది. 2015 తర్వాత ఆర్‌సీబీ వారి సొంత గడ్డపై ఒక్కసారి కూడా కేకేఆర్‌ను ఓడించలేకపోయింది. అదే సమయంలో, ఈ మైదానంలో రెండు జట్ల మొత్తం రికార్డు గురించి మాట్లాడుకుంటే, ఆర్‌సీబీ ఇక్కడ కూడా వెనుకబడి ఉంది. చిన్నస్వామి స్టేడియంలో ఇరు జట్ల మధ్య ఇప్పటివరకు 12 మ్యాచ్‌లు జరగగా, బెంగ ళూరు కేవలం 4 మ్యాచ్‌ల్లో మాత్రమే గెలిచింది. కోల్‌కతా 8 మ్యాచ్‌ల్లో గెలిచింది. అంతేకాకుండా, ఐపీఎల్‌లో ఇప్పటివరకు రెండు జట్ల మధ్య 35 మ్యాచ్‌లు జరిగాయి. ఇందులో కూడా ఆర్‌సీబీ ప్రదర్శన నిరాశ పరిచింది. ఆర్‌సీబీ కేకేఆర్ తో జరిగిన మ్యాచ్‌లలో 15 గెలిచి, 20 మ్యాచ్‌ల్లో ఓడిపోయింది. అయితే, ఈ సీజన్‌లో రజత్ పాటిదార్ కెప్టెన్సీలో ఆర్‌సీబీ అనేక పాత రికార్డులను బద్దలు కొట్టింది. అది 17 సంవత్సరాల తర్వాత చెపాక్‌లో చెన్నై సూపర్ కింగ్స్ జట్టును, 10 సంవత్సరాల తర్వాత వాంఖడేలో ముంబై ఇండియన్స్ జట్టును ఓడించగలిగింది. ఆర్‌సీబీ ఇప్పుడు కోల్‌కతాపై కూడా అదే ప్రదర్శన ఇవ్వాలని చూస్తోంది.

# బంగాళాఖాతంలో భారీ తుపాన్ తెలుగు రాష్ట్రాలకు 7 రోజులు భారీ వర్షాలు

**హైదరాబాద్ నివాస్ న్యూస్ మే 17**



నైరుతీ రుతుపవనాలు జోరుమీదున్నాయి. నైరుతీ రుతుపవనాలు దూసుకువచ్చేందుకు అనుకూలమైన వాతావరణం ఉందని భారత వాతావరణశాఖ అధికారులు తెలిపారు. ఇప్పుడు నైరుతీ రుతుపవనాలు దక్షిణ అరేబియా సముద్రంలోని కొన్ని ప్రాతాలకు రానున్నాయి. అలాగే శ్రీలంక కింద ప్రాంతం, మాల్దీవులు, బంగాళాఖాతం దక్షిణ ప్రాంతం, అండమాన్ దీవులు, అండమాన్ సముద్రం అంతటా నైరుతీ రుతుపవనాలు విస్తరిస్తున్నాయి. రానున్న రెండు మూడు రోజుల్లో ఇవి మధ్య బంగాళాకాతంలోకి కూడా వస్తాయని ఐఎండీ తెలిపింది. ఆగ్నేయ బంగాళాఖాతంలో ఒక ఆవర్తనం ఉండటంతో మేఘాలు సముద్ర మట్టం నుంచి 3.1 కిలోమీటర్ల ఎత్తులో మొదలై.5.8కిలోమీటర్ల వరకు విస్తరించి ఉన్నాయి. అలాగే మరో ఆవర్తనం..మధ్య బంగాళాఖాతంలో ఏర్పడింది. ఇది కోస్తాంధ్రకు దగ్గరలోనే ఉంది. దీని వల్ల సముద్ర మట్టం నుంచి 1.5కిలోమీటర్ల ఎత్తులో మేఘాటు, గాలులు గుండ్రంగా తిరుగుతున్నాయి. ఈ ఆవర్తనం త్వరలో అల్పపీడనంగా మారి తర్వాత తుపానుగా మారుతుందని అంచనా వేస్తున్నారు. దీనికి ఆగ్రెడి శక్తి అనే పేరును కూడా పెట్టారు. ఈ శక్తి తుపాన్ వచ్చే రెండు వారాలపాటూ ప్రభావం చూపిస్తుందని అంచనా వేసింది. ఇక వచ్చే వారం రోజులపాటు ఏపీ, తెలంగాణలో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు చాలా చోట్ల కురుస్తాయి. ఉరుములు, మెరుపులు, పిడుగులు పడతాయి.పిడుగుల శబ్దం చాలా ఎక్కువగా ఉంటుంది.గాలి వేగం గంటకు 30 నుంచి 50కిలోమీటర్లు ఉంటుంది. నేడు తెలుగు రాష్ట్రాల్లో గాలుల వేగం ఎక్కువగా ఉంటుంది. గంటకు 50 నుంచి 60కిలోమీటర్లు ఒక్కోసారి గంటకు 70 కిలోమీటర్ల వరకు ఉంటుందని ఐఎండీ తెలిపింది. రాయలసీమలో 19, 20 తేదీల్లో కూడా భయంకర ఈదురుగాలులు వీస్తాయని ఐఎండీ తెలిపింది. ఇక ఇటు తెలంగాణలో రోజంతా మేఘాలు పరుగులు పెడుతుంటాయి. సాయంత్రం4 తర్వాత వాతావరణం అల్లకల్లోలంగా మారే అవకాశం ఉంది. తర్వాత వర్షం మొదలవుతుంది. హైదరాబాద్ సహా తెలంగాణలోని 80శాతం ప్రాంతాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షం కురుస్తుంది. పశ్చిమ తెలంగాణలోని చాలా ప్రాంతాల్లో భారీ వర్షం పడుతుంది. ఇలా అర్ధరాత్రి వరకు కురవనుంది.భీకర గాలులు కూడా వీస్తాయి.

ఏపీలోనూ రోజంతా మేఘాలు ఉంటాయి. మధ్యాహ్నం 3 తర్వాత తిరుపతి, చిత్తూరు ప్రాంతాల్లో వాన షురూ అవుతుంది. అది అంతకంతకూ పెరుగుతుంది. రాయలసీమలో చాలా ప్రాంతాల్లో భారీ వర్షాలు కురుస్తాయి. అలా రాత్రిమొత్తం కురుస్తూనే ఉంటుంది. ఆదివారం తెల్లవారుజామున 3 గంటల వరకు రాయలసీమలో వాన పడుతూనే ఉంటుంది. ఉత్తరాంధ్ర నేడు సాయంత్రం 4గంటలకు వర్షం మొదలై.భారీ వర్షంగా మారుతుంది. రాత్రి 8గంటల వరకు కురుస్తుంది. కోస్తాంధ్రలో నేడు సాయంత్రం జల్లులు కురిసే అవకాశం ఉంది.

# ఉపాధ్యాయుడు బి.నగేష్ అకాల మరణం పట్ల సంతాపాన్ని వ్యక్తం చేసిన టిఎస్ యుటిఎఫ్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ


**నివాస్ న్యూస్ టేకులపల్లి:**



కీ.శే. బాదావత్. నగేష్ పాల్వంచ మండలం యానంబైలు కాంప్లెక్స్ ప్రాథమిక పాఠశాల మందిరకలపాడులో ఎస్ జి టి గా పనిచేశారు.అక్కడ పని చేస్తున్నా క్రమంలో టిఎస్ యుటిఎఫ్ చురుకైన కార్యకర్తగా పనిచేస్తూ కొంతకాలం పాల్వంచ మండల టిఎస్ యుటిఎఫ్ ప్రధాన కార్యదర్శిగా పనిచేసి ఉన్నారు.ఆయన కొంత కాలంగా అనారోగ్యంతో ఉంటూ శనివారం తెల్లవారుజామున మృతి చెందారు.ఆయన మృతి పట్ల టిఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కమిటీ మరియు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ తరపున రాష్ట్ర కార్యదర్శి బి రాజు మరియు జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లెంపాటి వెంకటేశ్వర్లు శ్రద్ధాంజలి ఘటించి,నివాళులు అర్పించారు.అనంతరం వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని వ్యక్తం చేశారు.ప్రభుత్వం తరుపున రావాల్సిన బెనిఫిట్స్ కోసం జిల్లా కమిటి సహాయ సహకారాలు అందిస్తుందని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి జిల్లా కార్యదర్శి ఎస్కే.పాషా మరియు ఇల్లందు మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శి కె.వెంకటేశ్వర్లు,ఎ.రాంబాబు మరియు అశ్వాపురం మండల నాయకులు బానోతు మంగీలాల్ నాయక్, ఎస్కే. రహిముద్దీన్,కుంజా రాంబాబు, బి.మంజీలాల్, రమేష్ తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు.

# రేపే పిఎస్ఎల్ వీ సీ 61 రాకెట్ లాంచ్!

**హైదరాబాద్ నివాస్ న్యూస్ మే 17**



భారత అంతరిక్ష పరిశోధన కేంద్రం ఇస్రో మరో కీలక ప్రయోగానికి సిద్ధమైంది. శ్రీహరికోటలోని సతీశ్ ధావన్ స్పేస్ సెంటర్ నుంచి రేపు ఉదయం 6 గంటల 59 నిమిషాలకు పీఎస్ ఎల్ వీ సీ61 రాకెట్ ను ప్రయోగించనుంది. షార్ లోని మొదటి ప్రయోగ వేదిక నుంచి రాకెట్ ను లాంచ్ చేయనున్నారు. అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ఈ రాకెట్ ను రూపొందించారు. 1696 కిలోల రీశాట్ 1 బీ ని నిర్దేశిత కక్ష్యలోని ప్రవేశపెట్టను న్నారు.ఇస్రోకు ఇది 101వ రాకెట్ ప్రయోగం. దీని ద్వారా భూ పరిశీలన ఉపగ్రహం (ఈ ఓ ఎస్) రీశాట్–1బీను కక్ష్యలోకి ప్రవేశపెట్టనున్నారు. ఈ ఉపగ్రహం ఎలాంటి వాతావరణ పరిస్థితు ల్లోనైనా.. రాత్రి పగలు అనే తేడా లేకుండా.. భూమి ఉపరితలాన్ని స్పష్టంగా చిత్రీకరించగలదు. సాధారణంగా ఆప్టికల్ కెమెరా ఆధారిత ఉపగ్రహాలు ప్రతికూల వాతావరణంలో లేదా రాత్రి సమయాల్లో ఫోటోలను స్పష్టంగా చిత్రీకరించలేవు. రీశాట్ 1 బీ మాత్రం వర్షం పడుతున్నా, దట్టమైన పొగ మంచు ఉన్నా, మేఘాలు అడ్డుగా ఉన్నా, లేదా చిమ్మచీకట్లు ఉన్నా సరే.. భూ ఉపరితలాన్ని హై రెజల్యూషన్ తో చిత్రీకరిస్తుంది. ఈ విధంగా ఈ ఉపగ్రహాన్ని ఇస్రో సైంటిస్టులు డిజైన్ చేశారు. ముఖ్యంగా దేశ రక్షణ ప్రయోజనాలకు ఈ రీశాట్ 1బీ రాడార్ సాంకేతికత చాలా కీలకం. రక్షణ రంగా నికి కీలక ముందడుగుగా దీన్ని శాస్త్రవేత్తలు భావిస్తు న్నారు. ఇది నిరంతరాయ నిఘా నేత్రంలా పని చేస్తుంది. పాకిస్తాన్, చైనా వంటి దేశాలతో ఉన్న సరిహద్దు ప్రాంతాలను పర్యవేక్షించ డంలోనూ, అలాగే దేశ విశాలమైన తీర ప్రాంతాన్ని కాపాడటంలోనూ రక్షణ రంగానికి సహకారం అందించడంలో ఉపయోగపడుతుంది. శత్రువుల కదలికలు పసిగట్టడం, చొరబాట్లను గుర్తించడం, ఉగ్రవాద కార్యకలాపాలపై నిరంతరాయంగా ఒక విశ్వసనీయమైన నిఘా సమాచారాన్ని అందిం చేందుకు ఈ ఉపగ్రహం మన సైంటిస్టులకు ఎంతగానో ఉపయోగప డనుంది.

## జర్నలిస్టు లావుడియా పల్లవి రాజు నాయక్ శ్రీ హాతి రామ్ మాల ధారణ గురించి వివరించడం జరిగింది..



హనుమకొండ జిల్లా మే 17,నివాస్ న్యూస్ ప్రతినిధి:-

శ్రీ హాతీ రామ్ మాల ధారణ తిరుపతి తిరుమల తేదీ 30/ జూన్ నెల/ 2025

మానవ సమాజంలో ఆది గురువు శ్రీ బాలాజీ భక్తుడు శ్రీ హాతిరామ్ బావాజీ భక్తి తత్వాన్ని ఈ జగతిలో సమాజానికి అందించారు అతని శిష్యులు ఎందరో సాధువు సంత్ సామాన్యులు రాజులు మహారాజులు దాతలు మహాదాతలు ఉన్నారు సప్తగిరుల పైన తన 99 వ ఈటలో జీవ సమాధి అయినారు అతని లీలలు అపారమైనవి సమాజానికి ఆదర్శవంతమై నిలిచారు అటువంటి మహా భక్తుని భక్తి తత్వంలో మాల ధారణ వ్రత దీక్షను 2021 వ సంవత్సరము నుండి భక్త జనులు వ్రత దీక్షలు చేపట్టి అతని జయంతి రోజున ఈ వ్రత దీక్షను విరమిస్తారు బంజారాల ఆరాధ దైవం కనుక ప్రతి బంజారా లు 11 రోజులు 21 రోజులు 41 ఒక్క రోజులు వ్రత దీక్షలు చేపట్టి ఇప్పటికే ఎందరో పునీతులు అయినారు తిరిగి ఈ సంవత్సరము హాథిరాం మాల ధారణ వేయి భక్తులు వారికి విన్నపం

మాల ధారణ వేయి తారీకు ప్రారంభమగును తెలుసుకోవలెను

41 రోజుల పూర్తి మండలం బుధవారం తేదీ 21 మే నెల 2025న ఉదయకాలముననే మాలలు ధరిస్తారు,

21 రోజుల అర్థం మండలం మంగళవారం తేదీ 10 జూన్ నెల 2025న ఉదయకాలముననే మాలలు ధరిస్తారు

11 రోజుల మాలలు ధరిస్తారు శుక్రవారం తేదీ 20 జూన్ నెల 2025న ఉదయకాలమునని మాలలు ధరిస్తారు భక్తజనులు శ్రీహతి రామ్ బావాజీ స్వామిని ఆరాధించే వ్రత దీక్షలను చేపట్టిన వారు భక్తజనులు అందరూ కలిసి ఒకరోజు ముందే రావలెను 29 జూన్ శ్రీ హాథిరాం బావాజీ ఆషాడ శుక్ల పంచమి తేదీ 30/జూన్ నెల 2025న సోమవారం భక్తజనులు ఊరేగింపు భజనలు బంజారాల నృత్యాలు సత్సంగాలు జరుగును కావున ఇరుముడి వ్రత దీక్ష విరమణ పూజలు భోగ్ హరదాస్ వీంతి ప్రార్ధనలు జరుగును కావున భారత దేశంలో ఉండే ప్రతి ఒక్కరూ ఈ స్వామిని పూజించి వారి ఆశీర్వాదం పొందాలని దృఢ సంకల్పము కలదు ఒకవేళ రానివారు వారి ఊరిలోనే దేవాలయములు ఫోటోలు పెట్టి పూజలు భోగ్ హరదాస్ వీంతి ప్రార్ధనలు చేసుకుని పునీతులు కావాలని ప్రార్థన శ్రీ బాలాజీ మహా భక్తుడు శ్రీ హాతిరామ్ బావాజీ జయంతిని ప్రతిఏటా తిరుమల తిరుపతిలో మరియు భారతదేశంలో ఉండే భక్తజనులు చేసుకొనుటకు ఒకరోజు సెలవు దినంగా ప్రకటించాలని ప్రార్థన సర్వేజనా సుఖినోభవంతు జై బాలాజీ జై జై హాతిరామ్ జై జగదంబ జై సేవాలాల్ జై గోమాత జై భరత మాత సేన రామ్ రామ్ జై జై బంజారా జర్నలిస్ట్ లావుడియా పల్లవి రాజు నాయక్

## ఉపాధ్యాయుడే ప్రగతికి నిర్దేశకుడు : ఎంఇఓ డాక్టర్ ప్రభుదయాల్



నివాస్ న్యూస్ కొత్తగూడెం

ఉపాధ్యాయుడు ఎల్లవేళలా నిత్య విద్యార్థిగా ఉంటూ ఎప్పటికప్పుడు నూతన బోధన మెళకువలను అభివృద్ధి పరచుకుంటూ వాటి సహాయంతో విద్యార్థుల్లో అంతర్లీనంగా ఉండే అంతర్గత నైపుణ్యాలను మరియు సామర్థ్యాలను గుర్తిస్తూ, వెలికితీస్తూ వారిని ఉత్తమ పౌరులుగా సమాజానికి అందించే అరుదైన గురుతర బాధ్యత ఉపాధ్యాయులదే, కావున అందుకు కృషి చేయాలని కొత్తగూడెం మండల విద్యాశాఖ అధికారి డాక్టర్ ప్రభుదయాల్ కోరారు. పాత కొత్తగూడెం జిల్లా విద్యా శిక్షణ సంస్థలో నిర్వహించబడుతున్న ఉపాధ్యాయుల ప్రత్యేక శిక్షణ శిబిరంలో ఆయన పాల్గొని పలు విద్యా విషయాలను, నూతన విద్యా పోకడలను గూర్చి వివరించారు. విద్యారంగంలో ప్రాథమిక విద్య పునాది వంటిదని ఆ స్థాయిలోనే విద్యా పునాదులు సక్రమంగా ఉంటే ఆపై ఎంతటి స్థాయిలనైన సులభంగా విద్యార్థులు అధిగమిస్తారన్నారు. విద్యాబుద్ధులు నేర్పుతూ శ్రేయోభిలాషిగా ఉండే ఉపాధ్యాయులను విద్యార్థులు తమ జీవితాంతం గుర్తుంచుకుంటారన్నారు. అందుకే అన్ని వృత్తుల్లో కెల్లా ఉపాధ్యాయ వృత్తి శ్రేష్టమైనది అన్నారు. ప్రభుత్వం అనేక విద్యా నూతన సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందనీ, ఇది మంచి పరిణామమన్నారు. అదే రీతుల్లో చిత్తశుద్ధితో కృషి చేస్తే అద్భుత ఫలితాలను సాధించవచ్చన్నారు. ఈనెల 20 నుండి 24 వరకు నిర్వహించే మండల స్థాయి శిక్షణ కార్యక్రమాలను సమర్థవంతంగా, సౌకర్యవంతంగా నిర్వహించాలని కోరారు. ఈ శిబిరంలో జిల్లా స్థాయి, మండల స్థాయి రిసోర్సపర్సన్లు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాలను తనికి చేయడం జరిగింది...






మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మే 17,నివాస్ న్యూస్ ప్రతినిధి:- మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఇన్చార్జ్ అదనపు జిల్లా కలెక్టర్ హరిప్రియ పౌరసరఫరాల జిల్లా మేనేజర్ ఓ.సుగుణ బాయి, ఉపేందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, వెంకట్ రెడ్డి మరియు సంబంధిత అధికారులు తో కలిసి ఏదులాబాద్, మాదారం మరియు కీసర కొనుగోలు కేంద్రాలను తనికి చేయడం జరిగింది. కొనుగోలు కేంద్రాలను సందర్శించిన దాన్యం మరియు రవాణా వివరములు ఇప్పటివరకు మేడ్చల్ జిల్లాలో 951 మంది రైతులనుండి 5056.560 టన్నుల ధాన్యం కొనుగోలు చేయడం జరిగింది. దానికి గాను 4260.760 టన్నుల ధాన్యం ఇప్పటికే రైస్ మిల్లులకి తరలించడం జరిగింది. దానికి గాను జిల్లాలో కొనుగోలు చేసిన ధన్యనాన్ని 48 గంటలలోపు డబ్బులు జమచేయడం జరుగుతుంది. లో 360 మంది రైతుల వివరములు నమోదు కాగా 335 మంది రైతులకి ఆన్ లైన్ ద్వారా డబ్బులు వారి ఖాతాలో జమచేయడం జరిగింది. కొనుగోలు కేంద్రం లలో ఇప్పటివరకు 225100 గోనెపంచులు సరఫరా చేయడం జరిగింది అందులో 126414 గోనెసంచులు వినియోగించుకోవడం జరిగింది మిగిలిన 98686 గోనెపంచులు కొనుగోలు కేంద్రంలో వున్నవి. అదనపు జిల్లా కలెక్టర్ గారు రైతులకు జాగ్రత్తలు మరియు సూచనలు ఇవ్వడం జరిగింది అందులో భాగంగా రైతులు తేమ తాలు మరియు మట్టిపెడ్డలు లేని నాణ్యత ప్రమాణాలు కలిగిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రానికి తీసుకురావడానికి రైతులను కోరడమైనది. ఈ విషయంలో రైతులను జగ్రుతపరచావలసిందిగా సంబందిత లకు ఆదేశాలు ఇవ్వడం జరిగింది. ప్రభుత్వం నిర్ణయించిన నాణ్యత ప్రమాణాలు కలిగిన తేమ శాత్రం 17% లోపు ఉన్న ధాన్యం ని మాత్రంమే కొనుగోలు చేయడం జరుగుతుంది. రాష్ట్ర వ్యాప్తంగా/జిల్లాలో కురుస్తున్న ఆకాల వర్గాల సమాచారాన్ని వీధర్ ఫారకాస్ట్ ఏ పి పీ ద్వారా సమాచారాన్ని ఎప్పటికప్పుడు ధాన్యం కొనుగోలు కేంద్రం ఇన్చార్జ్ ల ద్వారా రైతులకి సమాచారం ముందస్తుగానే తెలియపరచడం ద్వారా రైతులను అలర్ట్ చేయడం జరుగుతుంది. తద్వారా రైతులు తగుజాగ్రత్తలు ముందస్తుగ తీసుకోని తమ ధాన్యాన్ని తడవకుండా కాపాడుకావలెను. పాడి కాంట్రాక్టర్ కొనుగోలు చేసిన ధాన్యాన్ని త్వరితగతిన రైస్ మిల్ కి రవాణా చేయడం కొరకు అదనపు వాహనాలకై అధికారిని సంప్రదించి తగినన్ని వాహనాలను సమకూర్చుకొని ధాన్యం రవాణా చేయవలసిందిగా పాడి కాంట్రాక్టర్ ఆదేశాలు జారీచేయడం జరిగింది. ప్రతి రోజు 400 టన్నుల ధాన్యం రైస్ మిల్లులకి రవాణా చేయడం జరుగుతుంది. కొనుగోలు కేంద్రంలో ధాన్యం కొనుగోలు చేయునప్పుడు అవసరమైన టార్పాలిన్లు మరియు తూకం యంత్రాలు, తేమ మీటర్ లను తగు మొత్తంలో ఏర్పాట్లు చేయవలసిందిగా జిల్లా మార్కెటింగ్ అధికారిని అదేశిచడం జరిగింది. కొనుగోలు కేంద్రాలలో తగినంత హమాలీలను ఏర్పాటు చేసి, దాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలని మరియు వడ్లు దింపుకొను సమయంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలని, త్రాగునీటి ఏర్పాటు చేయాలని మరియు ధాన్యం కొన్నవెంతనే ట్యాబ్ (ఆన్లైన్) లో రైతు వివరములు నమోదుచేయవలసిందిగా దాన్యం కొనుగోలు ఇన్చార్జిలకు ఆదేశాలు జారీచేయడం జరిగింది. కొనుగోలు కేంద్రంలో ధాన్యం కొనుగోలు చేయునప్పుడు అన్ని సౌకర్యాలు రైతులకు ఏర్పాట్లు చేయవలసిందిగా జిల్లా సహకార అధికారి చుసుకోవలెను. జిల్లా అధికారులు వరి సేకరణ కేంద్రాలను నిరంతరం పర్యవేక్షిస్తూ, ధాన్యం కొనుగోలులో ఎలాంటి అవాంతరాలు రాకుండా చూస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం సూచనల మేరకు నాణ్యత ప్రమాణ ప్రమాణాలను అగ్రికల్చర్ వారు ధ్రువీకరించిన అనంతరం ధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. ఎక్కడ కూడా ధాన్యం తడవలేదని మొలకలు రాలేదని సరైన తేమ వచ్చినప్పుడే ధాన్యాన్ని కొనుగోలు చేయడం జరుగుతుందని స్పష్టం చేశారు రైతు తమ ధాన్యం అమ్మిన 48 గంటలలో నేరుగా వారి ఖాతాలో డబ్బులు జమచేయడం జరుగుతుందని పెర్కొన్నారు.

## విశాఖలో ప్రధాని మోదీ పర్యటనకు మంత్రులతో ఆర్గనైజింగ్ కమిటీ ఏర్పాటు

ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ మే 17

జూన్ 21న అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా విశాఖలో పర్యటించనున్న ప్రధాని నరేంద్ర మోదీ పర్యటన ఏర్పాట్లకు 5 గురు మంత్రులతో ఆర్గనైజింగ్ కమిటీ ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. కమిటీలో ఉన్న మంత్రులు..నారా లోకేషసత్యకుమార్ యాదవ్ వంగలపూడి అనిత డోలా బాలవీరాంజనేయ స్వామి కందుల దుర్గేష్ ఈ మంత్రుల కమిటీకి ప్రభుత్వ స్పెషల్ చీఫ్ సెక్రటరీ ఎమ్.టి.కృష్ణబాబు కన్వీనర్ గా వ్యవహరిస్తారని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.



GOVERNMENT OF ANDHRA PRADESH
ABSTRACT

Protocol – Visit of Hon'ble Prime Minister of India to Visakhapatnam on the occasion of International Yoga Day on 21.06.2025 – Preparatory arrangements – Constitution of Organizing Committee – Orders - Issued.

GENERAL ADMINISTRATION (PROTOCOL.B) DEPARTMENT

G.O.RT.No. 952 Dated: 17-05-2025

******

ORDER:-

In view of the proposed visit of Hon'ble Prime Minister of India to Visakhapatnam, on the occasion of International Yoga Day on 21.06.2025, Government hereby constitutes the Organizing Committee with the following Group of Ministers to guide and supervise all the departments concerned for successful conduct of the International Yoga Day :

| | | |
|---|---|---|
| 1. | Sri Nara Lokesh, Hon'ble Minister for Human Resources Development, IT, Electronics & Communications; RTG | Member |
| 2. | Sri Satya Kumar Yadav, Hon'ble Minister for Health, Family Welfare & Medical Education | Member |
| 3. | Smt.Vangalapudi Anitha, Hon'ble Minister for Home Affairs & Disaster Management | Member |
| 4. | Dr.Dola Sree Bala Veeranjaneya Swamy, Hon'ble Minister for Social Welfare, Disabled & Senior Citizen Welfare; Sachivalayam& Village Volunteer | Member |
| 5. | Sri Kandula Durgesh, Hon'ble Minister for Tourism, Culture & Cinematography | Member |

2. Sri M.T.Krishna Babu, I.A.S., Special Chief Secretary to Government, Health, Medical& Family Welfare Dept. is hereby appointed as Convener of the above Organizing Committee. He shall co-ordinate with the above Group of Ministers and all the Departments concerned for successful organising the Function.

## లక్ష్మినరసింహ స్వామిని దర్శించుకున్న మాజీ మంత్రి తనయుడు పసుపులేటి పవన్ కుమార్...



ఉమ్మడి అన్నమయ్య జిల్లా మే, 17 నివాస్ న్యూస్ ప్రతినిధి:-

రాజంపేట భువనగిరి పల్లెలో వెలసిన లక్ష్మీనరసింహస్వామి ఆలయ కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు శనివారం రోజున స్వామివారి అభిషేకానికి ముఖ్యఅతిథిగా మాజీ మంత్రివర్యులు పసుపులేటి బ్రహ్మయ్య తనయుడు పసుపులేటి పవన్ కుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు తదుపరి స్వామివారికి అభిషేకం పసుపులేటి పవన్ కుమార్ చేతులమీదుగా అభిషేకం నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులచే మాజీ మంత్రి తనయుడు పసుపులేటి పవన్ కుమార్ కీ ఘనంగా శాలువాతో సత్కరించారు ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు మరియు సిగా జయరాం పసుపులేటి చంద్రశేఖర్ పసుపులేటి నాగేంద్ర ఇతర భక్తులు అభిషేకమూలో పాల్గొన్నారు.

## ఎయిడ్స్ వ్యాధితో హాస్పిటల్ లో వైద్యంలో ఉన్నపుడు మరణించిన వ్యక్తి....



మేడ్చల్ మల్కాజ్గిరి మే, 17నివాస్ న్యూస్ ప్రతినిధి :-

శ్రీ బీ హెచ్. శ్రీనివాస్ రావు, హెడ్ కానిస్టేబుల్ 2823, సెక్షన్ ఇంచార్జి, జవహర్ నగర్ పోలీస్ స్టేషన్, రాచకొండ కమిషనరేట్ వారు పేర్కొనడానికి, తాను విధి లో భాగంగా 14.05.2025 న 00:40 గంటల సమయంలో గాంధీ హాస్పిటల్, సికింద్రాబాద్ నుండి ఒక కాల్ అందుకున్నానని మరియు ఏమ్మెల్సీ నం. 51523, ఐ పీ నం. 29779 కు సంబంధించి, పేరుప్రకారం ఎరకార్ బాలాజీ అనే వ్యక్తి 07.05.2025 న 03:39 గంటలకు 108 అంబులెన్స్ ద్వారా ఎయిడ్స్ వ్యాధితో హాస్పిటల్ లో చేర్పించబడినట్లు తెలుసుకున్నాడు. 13.05.2025 న 07:00 గంటలకు వైద్యంలో ఉన్నపుడు మరణించాడు. బాధితుడి బంధువులు తెలియరని, మరియు బాధితుని మృతి విషయమై వైద్యుల అభిప్రాయంపై తనకు ఎలాంటి అనుమానాలు లేవని ఫిర్యాదుదారు తెలిపారు. కావున, తగిన చర్యలు తీసుకోవాలని కోరుతూ ఈ ఫిర్యాదు చేయబడింది.

## ప్రపంచ హైపర్‌టెన్షన్ దినోత్సవాన్ని పురస్కరించుకొని కుషాయిగూడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రత్యేక అవగాహనా కార్యక్రమం......





మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మే, 17 నివాస్ న్యూస్ ప్రతినిధి:- ప్రపంచ హైపర్‌టెన్షన్ దినోత్సవాన్ని పురస్కరించుకొని కుషాయిగూడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రత్యేక అవగాహనా కార్యక్రమాన్ని నిర్వహించారు. హైపర్‌టెన్షన్ గురించి ప్రజల్లో అవగాహన పెంచేందుకు స్థానికంగా ఒక ర్యాలీ కూడా చెప్పట్టారు. ఈ ర్యాలీలో ఆరోగ్య సిబ్బంది, ఆశావర్కర్లు, నర్సులు, పాల్గొన్నారు. తదుపరి ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సీ. ఉమా గౌరి పాల్గొని మాట్లాడుతూ, నివారణకు అనుసరించవలసిన జీవనశైలిని వివరించారు. ఆరోగ్యకరమైన ఆహారం, నియమిత వ్యాయామం, ధూమపానం మానడం వంటి విషయాలపై ప్రాముఖ్యత వివరించారు. జిల్లా ఎన్ సి డి ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ మల్లేశ్వరి, “హైపర్‌టెన్షన్ లాంటి జీవనశైలి సంబంధిత వ్యాధులు మౌనంగా ఉండి, అనేక శారీరక సమస్యలకు దారి తీస్తాయి. వాటిని సమయానికి గుర్తించుకోవడం, నియంత్రణలో ఉంచుకోవడం చాలా అవసరం” అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సిఈఏ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ గీతా, సహాయ జిల్లా సిఈఏ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ వినోద్ , జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ కౌశిక్ , కుషాయిగూడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య అధికారి డాక్టర్ రామాదేవి సిబ్బంది పాల్గొన్నారు.

## శిక్షణ కేంద్రంలో మొక్కను నాటిన జిల్లా విద్యా శాఖ ప్లానింగ్ కో.ఆర్డినేటర్ ఎన్. సతీష్ కుమార్

ఇ ఎల్ టి ఏ సంఘ బాధ్యులతో కలిసి మొక్కను నాటిన శెనగ కళ్యాణ్



నివాస్ న్యూస్ కొత్తగూడెం

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో విద్యా శిక్షణ కేంద్రం నందు ఆంగ్ల ఉపాధ్యాయులకు వృత్తాంత శిక్షణ తరగతుల ముగింపు సందర్భంగా ఇంగ్లీష్ లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్ ఆహ్వానం మేరకు ప్రకృతి ప్రేమికుడు శెనగ కళ్యాణ్ కుమార్ సంఘ భాద్యులతో కలిసి తెలంగాణ హైస్కూల్ నందు మొక్కను నాటారు. ఈ సందర్భంగా (75వ రోజులుగా) ప్రతి రోజు మొక్కలు నాటుతున్న కళ్యాణ్ ను అభినందించారు. ఆయన మాట్లాడుతూ ప్రకృతి హరిత దీక్షా వ్యవస్థాపక అధ్యక్షుడు కె ఎన్ రాజశేఖర్, ప్రకృతి ప్రేమికుడు రామ్ కుమార్, జాతీయ యంగ్ ఇండియన్ సేవా పురస్కారం అందుకున్న బాలు నాయక్ కు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నగిన సతీష్ కుమార్, మీరా హుస్సేన్,జహంగీర్, మురళి,రాంకుమార్, జానకిహరి బాబు, ఆంగ్ల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు

## హజ్రత్ సైలని బాబా గంధము ఉర్సు జాతర కు రావాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి ని దర్గా పీఠాధిపతులతో కలిసి ఆహ్వానించిన పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి



వరంగల్ నివాస్ న్యూస్ ప్రతినిధి

హనుమకొండ జిల్లా దామెర మండలం ఓగులాపూర్ గ్రామంలోని సైలని బాబా దర్గాలో ప్రతి ఏటా నిర్వహించే గంధం ఉత్సవాలను మే 21వ తేదీన ఘనంగా నిర్వహిస్తున్నట్లు ఇట్టి ఉత్సవాలకు ముఖ్య అతిథిగా హాజరు కావాలని కోరుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి శనివారం హైదరాబాద్ లోని దర్గా పీఠాధిపతులతో కలిసి ఆహ్వాన పత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో దర్గా పీఠాధిపతి హజ్రత్ పీర్ హాజి ముహమ్మద్ అబ్దుల్ హమీద్ షా మియ,జీరే నిగ్రానీ హజ్రత్ హాజీ మహమ్మద్ అబ్దుల్ రషీద్ సాహెబ్, తదితరులు పాల్గొన్నారు.

## స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ మే 17

కర్నూలు జిల్లా, పాణ్యం నియోజకవర్గంలో స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీ క్యాంప్ రైతుబజార్‌కు సీఎం వెళ్లారు. అక్కడ రైతులు, పారిశుద్ధ్య కార్మికులతో మాట్లాడారు. కూరగాయల వ్యర్థాలతో ఎరువుల తయారు చేసే విధానాన్ని పరిశీలించారు. అనంతరం ఉద్యానవన అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు.




## నవ వదువరులను ఆశీర్వదించిన గవర్నర్

ఆంధ్ర ప్రదేశ్ నివాస్ న్యూస్ మే 17 గవర్నర్ కి ఘన స్వాగతం పలికిన ఎమ్మెల్యే అమిలినేని, ముత్తినేని కుటుంబ సభ్యులు అనంతపురం జిల్లా కేంద్రంలోని కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని స్వగృహం బృందావనంలో సురేంద్ర బాబు తనయ శ్రీచరిత, మిత్రుడు, వియ్యంకుడు ముత్తినేని రాజగోపాల్ తనయుడు రాహుల్ ఆదిత్యల నూతన జంటను ఆశీర్వదించిన ఆంధ్రప్రదేశ్ గవర్నర్ శ్రీ అబ్దుల్ నజీర్



## హైడ్రా పై ప్రత్యేక కథనం

# హైడ్రాలో హైటెక్ దోపిడీ..! ఔట్సోర్సింగ్ ఉద్యోగుల బతుకు బతుకేనా..?





**హైదరాబాద్ ప్రతినిధి నివాస్ న్యూస్ మే 17:**

ల"ఉద్యోగం వస్తే బతుకు బాగుంటుంది" అనుకున్న పేద యువతకి "ఉద్యోగం వచ్చి బతుకే నలుగుతోంది" అనిపిస్తున్న స్థితి. హైడ్రా సంస్థలో ఔట్సోర్సింగ్ ఉద్యోగుల కష్టాలు విన్నవాడికే కాదు, చూసినవాడికి కూడా కన్నీళ్లు వస్తాయ్. మేధను, శ్రమను సద్వినియోగం చేయాల్సిన చోట మానవ హక్కులను లౌకికంగా మింగేస్తున్న ఈ వ్యవస్థ నేటి యువతకి ఒక క్షణం ప్రశాంతత కూడా ఇచ్చేది లేదు.

ఉద్యోగం పేరుతో వంచన ఒప్పందం పేరుతో బానిసత్వం..!

ఒప్పందంలో 8 గంటలు అని చెప్పి వాస్తవంగా 12 గంటల వెట్టి పని. పని చేసే స్థలాల్లో కనీస వసతులే లేకుండా, ఒకే టీషర్ట్‌తో నెలల తరబడి పని చేయించడం. ఎండైనా, వానైనా, విశ్రాంతి లేకుండా పనిచేయించటం ౦ ఇది శ్రమదోపిడీ కాదని ఎవరు చెబుతారు?

గాయమైనా లెక్కలేదు న్యాయం అడిగినా వేదించడమే..!

పని సమయంలో గాయాలైనా ఆసుపత్రి చూపించరు. వందశాతం సమర్పణతో పనిచేసే యువత, చిన్న ఆరోగ్య సమస్యలకే ఉద్యోగం కోల్పోతున్నారు. ప్రశ్నించినవారిని దూర ప్రాంతాలకు బదిలీలు చేయడం, ప్రయాణ ఖర్చులు కూడా చెల్లించకుండా వేధించడం ౦ హైడ్రాలో 'పనీ చేయాలంటే చేయండి, లేదంటే వెళ్లండి' అన్న తీరే పాలనగా మారిపోయింది.

రిటైర్డ్ అధికారుల మాటల దాడి – మానసిక వేధింపులకే మారు పేరు..!

హైడ్రాలో పనిచేస్తున్న ఉద్యోగులపై కొందరు రిటైర్డ్ ఆర్మీ అధికారులు తీవ్రంగా అవమానకరంగా ప్రవర్తిస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. నిందలు వేయడం, మానసికంగా అణచివేయడం, వ్యక్తిగతంగా మాటలతో దెబ్బతీయడం అనేది ఉద్యోగుల ఆత్మవిశ్వాసాన్ని ఛిద్రం చేస్తున్నది.

గౌరవం లేకుండా, కిందటి పనులు చేయిస్తున్న నిర్వాకం..!

పోలీస్ స్టేషన్ ఓపెనింగ్ రోజున ఉద్యోగులను అద్దాలు తుడిపించటం, ఇటుకలు మోపించటం, బల్లలు పెట్టించడం వంటి పనులు చేయించడం ౦ ఉద్యోగ గౌరవాన్ని తుంగలో తొక్కిన ఘట్టంగా నిలుస్తోంది. ఇది ఉద్యోగమేనా? లేక మరొక మౌలిక దోపిడీనా?

అర్హత కంటే పరిచయమే ఉద్యోగం అమ్మకమే..!

అర్హత ఉన్నవారు కాదు పరిచయం ఉన్నవారికే ఉద్యోగం. దాంతో పేదలు ఎంతో ఆశగా చూసిన అవకాశాలు మధ్యలోనే తుడిపాటవుతున్నాయి. దశాబ్దాల కల కొంతమంది చేతిలో టోకరా అవుతోంది.

ప్రభుత్వానికి కనపడట్లేదా ఈ నెరసిన వాస్తవం?

ప్రతీ అభివృద్ధి వేదికపై ఉద్యోగాల తాలూకు గొప్ప కథలు చెబుతున్న ప్రభుత్వం, హైడ్రాలోని చీకటి కోణాన్ని ఎందుకు పట్టించుకోవడంలేదు? ఇది కేవలం ఉద్యోగుల సమస్య కాదు. ఇది మానవతా సంక్షోభం. ఇది నిర్లక్ష్యానికి కాదు చర్యలకు సమయం.

ప్రజల డిమాండ్లు స్పష్టంగా ఉన్నాయి:

ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు కనీస గౌరవం కల్పించాలి

పారదర్శక నియామక విధానం అమలుచేయాలి

పనికి తగిన జీతం, భద్రత, వైద్యం కల్పించాలి

వేదింపులకు పాల్పడే అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలి.

జీతం కంటే ముందు గౌరవం కావాలి..!

హైడ్రాలో ఉద్యోగం కోసం పోరాడే ఈ యువత దేశ భవిష్యత్తు శిల్పులు. వారికి శ్రమకు గౌరవం, ప్రాణాలకు రక్షణ, జీవితానికి భరోసా ఇవ్వాల్సింది ప్రభుత్వమే. హైడ్రాలో మానవత్వం నిలబెట్టే సమయం ఇది.

# నకిలీ మొక్కజొన్న విత్తనాల మాయాజాలం

## రైతుల నష్టానికి బాధ్యులపై పీడీ యాక్ట్ కేసులు నమోదు చేయాలి

**హైదరాబాద్ నివాస్ న్యూస్ మే 17**



1. రైతులను మోసగించిన బహుళ జాతీయ కంపెనీలు

తెలంగాణ రాష్ట్రంలోని ములుగు జిల్లా, ముఖ్యంగా నూగూరు, వెంకటాపురం, వాజేడు, కన్నాయిగూడెం మండలాల్లో వేలాది మంది రైతులు నకిలీ మొక్కజొన్న విత్తనాల వల్ల తీవ్ర నష్టాన్ని ఎదుర్కొన్నారు. ఈ విత్తనాలను సరఫరా చేసిన బహుళ జాతీయ కంపెనీల ప్రతినిధులు, ఆర్గనైజర్లు, బ్రోకర్లు రైతుల జీవితాలతో చెలగాటం ఆడినట్లు రైతులు ఆరోపిస్తున్నారు.

2. ఆత్మహత్యలు చేసుకున్న రైతులు – బాధ్యత ఎవరిది?

విత్తనాల వైఫల్యం వల్ల పంట నష్టపోయిన రైతులలో కొంతమంది తీవ్ర మనస్థాపానికి గురై ఆత్మహత్యలు చేసుకోవడం దురదృష్టకరం. అయినప్పటికీ, అధికారులు ఈ ఘటనలను మామూలు కేసులుగా నమోదు చేసి తప్పించుకుంటున్నారు. వెంకటాపురం మండలంలో కేవలం అరకొర కంటితుడుపు కేసులతో పరిమితం చేయడం రైతుల న్యాయానికి వ్యతిరేకమని పలువురు మండిపడుతున్నారు.

3. రైతుల విజ్ఞప్తి – పీడీ యాక్ట్ కింద కేసులు నమోదు చేయాలి.

రైతులు ప్రభుత్వాన్ని కోరుతున్న ప్రధాన అంశం – ఈ కంపెనీలపై తీవ్ర చర్యలు తీసుకోవాలని, ప్రజల భద్రతకు విఘాతం కలిగించిన వారి మీద పీడీ యాక్ట్ (Preventive Detention Act) కింద కేసులు నమోదు చేసి జైలుకు తరలించాలని స్పష్టంగా కోరుతున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందనపై రైతులు హర్షం వ్యక్తం చేశారు.

4. నష్టపరిహారం – ఇన్స్యూరెన్స్ – కేవలం ధనవంతులకు లాభాలు

గత ఐదు నెలలుగా రైతులు తమకు నష్టపరిహారం ఇవ్వాలని, విత్తన వైఫల్యం వల్ల గల ఇన్స్యూరెన్స్ క్లెయిమ్ అందించాలని అధికారులను పలుమార్లు కోరినా ఇంకా ఒక్క రూపాయి కూడా చెల్లించకపోవడం దారుణం. అదే సమయంలో, కంపెనీల దళారీలు మాత్రం ఎకరాకు లక్షల రూపాయల ఇన్స్యూరెన్స్ క్లెయిమ్ చేసుకుని రైతులకు అన్యాయం చేస్తున్నారు.

5. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలకు వినతిపత్రాలు – స్పందనకు ధన్యవాదాలు

ఈ విషయాన్ని పలుమార్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కి, కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ కి వినతి పత్రాల రూపంలో తెలిపారు. ప్రభుత్వం స్పందించినందుకు ధన్యవాదాలు తెలిపారు.

6. న్యాయవాది పిట్టా శ్రీనివాసరెడ్డి విజ్ఞప్తి

సుప్రీంకోర్టు న్యాయవాది పిట్టా శ్రీనివాసరెడ్డి అధికారులను కోరారు – నకిలీ విత్తనాల ముఠాలపై పీడీ యాక్ట్ కేసులు నమోదు చేయాలి. రైతులకు లక్షల రూపాయల నష్టపరిహారం చెల్లించాలి. ఇదే సత్వర న్యాయం.

రైతుకు న్యాయం కావాలి, నకిలీ విత్తన ముఠాలకు శిక్ష కావాలిఈ సంఘటన తెలంగాణ వ్యవసాయ రంగంలో పెద్ద పాఠంగా మిగలాలి. రైతుల ప్రాణాలు విలువైనవని గుర్తించి, ప్రభుత్వాలు వెంటనే చర్యలు తీసుకోవాలి. బాధ్యులపై కఠిన చర్యలు, రైతులకు పూర్తి నష్టపరిహారం మాత్రమే ఈ వ్యవహారానికి న్యాయం.

# బ్రహ్మ సాక్షిగా సాగిన బంధం - జీవితం అనే మహాసంస్థకి మాధుర్యమయిన నిర్వచనం!

**హైదరాబాద్ ప్రతినిధి నివాస్ న్యూస్ – మే 17**



"పెళ్లి అనేది రెండు మనసుల కలయిక మాత్రమే కాదు – అది జీవితాన్ని నడిపించే మానవతా తత్వాల పరిశీలనా శక్తిని కలిగిన పునీత బంధం.'' ఈ అర్థవంతమైన పదాలను నిజం చేసినవారే గౌరిశెట్టి శంకర్ లింగం – సంధ్య దంపతులు. ఈ ఇద్దరి 28 ఏళ్ల మధుర దాంపత్యాన్ని పరిశీలిస్తే, పెళ్లి అనేది ఒక్క వ్యక్తిగత జీవితం కోసం కాదు, ఒక సంస్కృతిని, ఒక కుటుంబాన్ని, ఒక సమాజాన్ని నిర్మించేందుకు ఏర్పడే శాశ్వత ధర్మబంధమని అర్థమవుతుంది.

జీవితానికి ఒక సంస్థగా 'దాంపత్యం'

పెళ్లిని ఒక ఒప్పందంగా భావించే నేటి తరానికి గౌరిశెట్టి దంపతుల జీవితం ఒక బోధన.

వారు చూపించిన నిబద్ధత, ప్రేమ, గౌరవం, ఓర్పు – ఇవన్నీ ఒక విద్యాలయం లాంటివి.

ప్రతి దంపతుల జీవితం ఒక సామాజిక విద్యాసంస్థ. అందులో ప్రతిరోజూ జీవిత పాఠాలు, అనుభవాల పరీక్షలు, బాధ్యతల బోధనలు జరుగుతాయి.

వేమన తత్వానికి ప్రతిరూపం

వేమన గారు చెప్పినట్లు

"పండు మృదువై నొరగుచు తీయనె,

పండు చెదల నీతియు తెలిసి"

అనే పద్యం వీరి జీవితానికి అక్షరాలా సరిగ్గా సరిపోతుంది.

వారి అనుబంధం ఒక మధురమైన పండు వలె, దాని మాధుర్యమంతా ఓర్పులో, పరస్పర అర్థం చేసుకునే శక్తిలో, మనసుపూర్వకమైన సంభాషణలలో కనిపిస్తుంది.

భర్త మాటల్లో జీవన తాత్వికత:

శంకర్ లింగం గారు నిగూఢంగా చెప్పారు

"మన భావాలను మనసుపూర్వకంగా పంచుకోవడమే జీవితాన్ని పరిపూర్ణంగా చేస్తుంది. కష్టాల్లోనూ తడబడకుండా ఉండే అండ ఒకరికి ఒకరు అవ్వాలి."

భార్య మాటల్లో జీవితం పాఠం:

సంధ్య గారు హృదయపూర్వకంగా అన్నారు

''పెళ్లి అనేది బాధ్యత. ప్రేమను ధర్మంతో మేళవించిన పవిత్ర బంధం. జీవితానికి దిశానిర్దేశం చేసే సమాజ నిర్మాణానికి మార్గదర్శక శక్తి."

దాంపత్యం – ఒక జీవశాస్త్రం!

ఈ బంధాన్ని సముద్రంలా విశ్లేషిస్తే:

నమ్మకం అనే సాగరతీరంలో,

ప్రేమ అనే అలల మధ్య,

ఓర్పు అనే బల్లలపై,

బాధ్యత అనే నావలో,

ఈ దంపతుల జీవనయానం నడుస్తూ వచ్చింది.

ఇది మూడుముళ్ల బంధం మాత్రమే కాదు – అది సమాజానికి స్ఫూర్తినిచ్చే ధర్మబంధం!

యువతకు గుణపాఠం

ఈ దంపతుల జీవితం యాదృచ్ఛికంగా కలిసిన చేతులు ఎలా ఆశయాలుగా మారాయో చూపించింది.

పెళ్లి అనేది పూలమాలలు, ఖర్చుల వేడుక మాత్రమే కాదు – అది జీవితం అనే విశాల వేదికపై జరిగే ఒక ఆత్మిక నాటకం. అందులో ప్రతి క్షణం బాధ్యతతో, ప్రేమతో నిండాలి.

ఉపసంహారం: బ్రహ్మముడి ఆశీస్సులతో సాగిన జీవితం

28 ఏళ్ల ఈ మధుర సంసార యాత్రకు బ్రహ్మ సాక్షిగా నిలిచాడు.

వారి జీవితం ఒక్క కుటుంబానికి మాత్రమే కాదు

సమాజంలోని ప్రతి కొత్త దంపతికి మార్గదర్శక రహదారి.

వేద వాక్యాల సారాన్ని, వేమన తత్వాన్ని, దాంపత్య శ్రేయస్సును ఒకేసారి ప్రతిబింబించిన ఈ జీవితం,

నేటి సమాజానికి నూతన జీవశక్తిని అందిస్తుంది.


గౌరిశెట్టి శంకర్ లింగం – సంధ్య దంపతులకు 28వ వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు.

మీ బంధం శాశ్వతంగా అలానే మధురంగా కొనసాగాలని కోరుకుంటూ

మూడుముళ్ల సాక్షిగా – బ్రహ్మయే ఆశీర్వదించిన జీవన రథం!

# ఫలరాజు.ధర లేక దిగాలు

**నివాస్ న్యూస్ ప్రతినిధి** మామిడి రైతులకు ఈ ఏడాది కన్నీళ్లే మిగులుతున్నాయి. కష్టనష్టాలకు ఓర్చుకుని ఏళ్ల తరబడి మామిడి తోటలను సాగు చేస్తున్నా.. పంట దిగుబడి రావడం లేదు. వాతావరణంలో మార్పులు మామిడిపై తీవ్రంగా ఉండడంతో రైతులు తీవ్రంగా నష్టపోయారు. కొన్ని చోట్ల ఎండ వేడిమికి మామిడి కాయలు రాలిపోగా, మరికొన్ని చోట్ల మామిడి చెట్లకు రోగం వచ్చి కాయలు రాలిపోయాయి. వేసవి వచ్చిందంటే పండ్లలో రారాజుగా పిలవబడే మామిడిని రుచి చూడని వారు ఉండరు. అలాంటిది ప్రస్తుత మామిడి కాయలు పెద్దగా కనిపించడం లేదు. అరకొర మామిడికాయలు మార్కెట్లో దర్శనమిస్తే వాటి ధరలు కూడా లేవు. ఈసారి మామిడి దిగుబడి బాగా తగ్గడంతోనే ధరలు పెరిగిపోయాయని వ్యాపారులు పేర్కొంటున్నారు.ప్రజాశక్తి–రాయచోటి జిల్లా వ్యాప్తంగా మామిడి తోటల సాగు ఎక్కువగా ఉంది. ఎంతో ఆశగా మామిడి పండు సాగు చేస్తున్న రైతన్నకు సరైన గిట్టు బాటు ధరలు లేక ఐదేళ్లుగా మామిడి రైతులు తీవ్రంగా నష్ట పోతున్నారు. మామిడి రైతులకు గతేడాది కంటే ఈ ఏడాది వాతావరణ పరిస్థితులు అనుకూలించక నష్టపోయారు. కొన్ని చోట్ల ఎండ వేడిమికి మామిడి కాయలు రాలిపోగా, మరికొన్ని చోట్ల మామిడి చెట్లకు రోగం వచ్చి కాయలు రాలిపోయాయి. ఇక్కడ నుండి ముంబయి, చెన్నై, బెంగళూరు, హైదరాబాద్, విజయవాడ తదితర ప్రాంతాలకు మామిడి కాయలను ఎగుమతి చేస్తారు. గతంలో మామిడి పూతను చూసి వ్యాపారస్తులు మామిడి పంటను కొనేవారు ప్రస్తుతం మామిడి కాయలను చూసి వ్యాపారస్తులు కొనుగోలు చేస్తున్నారు. గతంలో మాదిరిగా వ్యాపారస్తులు ఉత్సాహం చూపడం లేదు. అనుకున్నంత ఏడాది అనుకున్నంత మామిడిపంట రాకపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. జిల్లా వ్యాప్తంగా సుమారు 89,667.5 ఎకరాల్లో మామిడి తోటలు ఉన్నాయి. రాయచోటి మండలం మాధవరం, గొర్ల ముదివేడు, సంబేపల్లి, చిన్నమండెం, గాలివీడు, లక్కిరెడ్డిపల్లి, రామా పురం, వీరబల్లి, సుండుపల్లి మండలాల్లో మామిడి తోటలో అధికంగా ఉన్నాయి. మొదట్లో ఎక్కువ మొత్తంలో చెట్లకు పూత వచ్చింది. ఈసారి వాతావరణ మార్పులు, నాసిరకమైన మందులు పిచికారి చేయడంతో కూడా పూత నిలబడక రాలిపోయింది. వేల రూపాయలు వెచ్చించి మామిడి తోటలకు మందులు పిచికారి చేసిన దిగుబడి రాలేదని రైతులు ఆందోళన చెందుతున్నారు. ప్రతి ఏటా దాదాపు రూ.200 కోట్ల కు పైగా విలువైన దిగుబడిలు ఇతర రాష్ట్రాలకు ఎగుమతి చేస్తారు. ఈసారి అధిక వర్షాలు, గాలులతో వాతావరణం మార్పులతో దిగుబడి తగ్గిపోయింది. రైతులు ఆందోళన చెందుతున్నారు.మార్కెట్లో కానరాన్ని మామిడి పండ్లు.. మామిడి ధరలు ఎండలతో సమానంగా మండి పోతున్నాయి. మార్కెట్లో ఎక్కడ చూసినా కూడా మామిడి పండ్లు కని పించడం లేదు. ఒకవేళ కనిపించినా చాలా తక్కువ మోతాదులో మామిడి కాయలు ఉంటున్నాయి. మార్చి చివరి వారం నుంచి మే వరకు మార్కెట్‌లో అధిక మొత్తంలో మామిడి పండ్లు కనిపిస్తాయి. ఈసారి మామిడి దిగుబడి తగ్గడంతోనే ఈ పరిస్థితి ఏర్పడిందని వ్యాపా రులు చెబుతున్నారు. పూత రాకపోవడంతో వచ్చినా కూత కూడా రాలిపోవడంతో మామిడి దిగుబడిపై ప్రభావం పడింది.గతం లో శీతా కాలంలో మామిడి చెట్లకు దట్టంగా పూత వచ్చిన ఆ తర్వాత వాతావర ణంలో మార్పులు కారణంగా నిలబడక పోవడం, నాసిరకమైన మందులు ప్రభావంతో పూత నిలబడలేదని రైతులు వాపోతున్నారు. దీనికారణంగానే మార్కెట్లో ఎక్కడ మామిడి పండ్లు కనిపించడం లేదు. అరకొరా కొన్ని మామిడి పండ్లు కనిపించినా టన్ను రూ.20 వేల నుంచి రూ.25 వేలు, బెనిషా టన్ను రూ.30 వేల నుంచి రూ.35



వేలు, ఖాదర్ టన్ను రూ.40 వేల 45 వేలు, మల్లికా టన్ను రూ.40 నుంచి రూ.45 వేలు వరకు మార్కెట్‌లో అమ్ముతున్నారు. వెలవెల పోతున్న మామిడి మండీలు జిల్లాలో మామిడి కాయలను విక్రయించేందుకు పలు మండీలు ఉన్నాయి. రైతులు, వ్యాపారస్తులు మామిడి కాయలను ఈ మండీలకు చేరవేసి అమ్ముకుంటుంటారు. మామిడి దిగుబడి తగ్గడంతో మండీలకు మామిడి కాయలు రాకపోవడంతో మామిడి మండీలు వెలవెల పోతున్నాయి. ప్రతి నియోజకవర్గంలో కొంతమంది వ్యాపారులు మామిడి షెడ్లను ఏర్పాటు చేశారు. ఆయా మండలాలలోని రైతులు ఆ మామిడి షెడ్లకు మామిడి కాయలను తరలించి విక్రయిస్తుంటారు. ఆ షెడ్లకు కూడా మామిడి కాయలు రాక పోవడంతో అవి కూడా వెలవెల పోతున్నాయి. వీరబల్లి బేనీషాకు భలే గిరాకీ ప్రతి ఒక్కరికి వీరబల్లి బేనీషా అంటే ఎంతో ఇష్టం. ఈ బేనీషా చాలా రుచిగా ఉంటుంది. ఈ బేనీషాను కొనుగోలు చేయడానికి ఢిల్లీ, ముంబై, కలకత్తా ప్రాంతాల నుంచి వ్యాపారస్తులు వచ్చి కొనుగోలు చేసి తీసుకొని వెళుతుంటారు. ఈ వీరబల్లి బేనీషాను మన రాష్ట్రమే కాదు విదేశాలు కూడా ఎగుమతి చేస్తుంటారు. బేనీషాకు అంత పేరు వచ్చిందని చెప్పవచ్చును. వీరబల్లి మండలంలో మామిడి తోటలో అధికంగా ఉన్నాయి. అందుకోసమే మామిడి ప్రియులు ఈ బేనీషాను ఇష్టపడతారు.అధిక ఖర్చులు వస్తున్నాయి మామిడి పంట సాగు చేయాలంటే రైతులకు అధికష్టాలు వస్తున్నాయి. మామిడి పంటలు తోటలో దున్నకం, పాదులు తీయడం, కంచే, చెట్లకు ఎరువులు, మందులు, నీరు కట్టడం వంటివి చాలా అవసరం. ఇంత కష్టపడినప్పటికీ నాలుగేళ్లుగా మామిడి పంట సరిగ్గా రావడం లేదు పెట్టుబడి ఎక్కువ అవుతుంది ఆదాయం తగ్గు తున్నది. ప్రభుత్వం ఆదుకొని న్యాయం చేయాలి.– రెడ్డయ్య, రైతు, వండాడి, చిన్నమండెం.ఇబ్బందిగా ఉంది ఐదేళ్లుగా మామిడి పంట సరైన దిగుబడి లేక ఇబ్బందిగా ఉంది. వరి, వేరుశనగ, కంది వంటి పంటలు కూడా వర్షాలు లేక పంటలు చేతికి రావడం లేదు. కనీసం మామిడి పంటైనా చేతికొస్తాదనుకుంటే పంట లేదు, రేట్లు కూడా లేవు పెట్టిన పెట్టకూడదు కూడా రావడం లేదు. సుబ్బారెడ్డి, రైతు, యండపల్లి, రాయచోటి.ప్రభుత్వం ఆదుకోవాలి జిల్లాలో మామిడిపండు సాగు చేసిన ప్రతి రైతుకు రాష్ట్ర, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆదుకోవాలి. రైతులకు కూలీలు ఖర్చులు అధికమవుతున్నాయి. మామిడి పంట కూడా తక్కువగా వస్తున్నది.